E69 NEWS

తెలుగు TGTEL/25/A4366

# గళం

సామాన్యుల గుండె చప్పుడు

విలేకరులు కావలెను

తెలుగు గళం దినపత్రికలోపని

చేయుటకు నియోజక వర్గాల వారీగా

విలేకరులు కావలెను వాట్సప్ నెం:

9959812941- 9949356387

సంపుటి : 01 సంచిక 14 ఆదివారం 30-11-2025 ఎడిటర్ : రాయపర్తి . భానుప్రసాద్ పేజీలు : 08

## గంటకు 7కి.మీ వేగంతో దూసుకొస్తున్న దిత్వా తుపాను..



**తెలుగు గళం**

**విశాఖపట్నం** దిత్వా తుపాను నైరుతి బంగాళాఖాతం, శ్రీలంక తీరాన్ని వెంబడి కొనసాగుతోందని.. ప్రస్తుతం పుదుచ్చేరికి 300 కి.మీ, చెన్నైకి 400 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందనివిపత్తుల ప్రతిస్పందన సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. గడిచిన 6 గంటలుగా 7 కి.మీ వేగంతో కదులుతున్నట్లు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున తీవ్రవాయుగుండంగా తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ కోస్తాంధ్ర తీరాలకు చేరుకునే అవకాశం ఉందన్నారు. దీని ప్రభావంతో ఇవాళ చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని.. ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. మంగళవారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

## దక్షిణాఫ్రికా తెల్లజాతీయుల్ని చంపుతోంది.. జి 20 సదస్సుకు పిలవం : ట్రంప్



**తెలుగు గళం వాషింగ్టన్**

దక్షిణాఫ్రికా తెల్లజాతీయుల్ని చంపుతోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా ఆరోపించారు. వచ్చే ఏడాది జి 20 సదస్సు అమెరికాలో మయామిలో జరగనుంది. అమెరికా నేతృత్వం వహిస్తున్న ఈ శిఖరాగ్ర సమావేశానికి దక్షిణాఫ్రికాను ఆహ్వానించమని ట్రంప్ శుక్రవారం ప్రకటించారు. ఇటీవల దక్షిణాఫ్రికాలోని జోహెన్నస్‌బర్గ్‌లో జరిగిన శిఖరాగ్ర సమావేశానికి ట్రంప్ హాజరవ్వలేదు.

తాజా పరిణామాలపై ట్రంప్ స్పందించి ఎక్స్‌లో పోస్టు చేశారు. 'కొంతమంది స్థిరనివాసులు ఎదుర్కొంటున్న మానవ హక్కుల ఉల్లంఘనలను దక్షిణాఫ్రికా ప్రభుత్వం గుర్తించడంలో విఫలమైంది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే.. దక్షిణాఫ్రికాలో తెల్లజాతీయుల్ని చంపుతున్నారు. వారి పొలాల్ని తీసుకుంటున్నారు. ఆ దేశంలో ఆఫ్రికన్లు, డచ్, ఫ్రెంచ్, జర్మన్ దేశాలకు చెందిన స్థిర నివాసులు మానవ హక్కుల ఉల్లంఘనలను ఎదుర్కొంటున్నారు అని ట్రంప్ ఎక్స్ పోస్టులో దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## ఇండోనేషియాలో వరదల వల్ల 248 మందికి చేరిన మృతుల సంఖ్య



**తెలుగు గళం జకార్తా**

ఇండోనేషియా ప్రకృతి విపత్తులతో అతలాకుతలమైంది. ఆ దేశంలో ఇటీవల సంభవించిన సునామీ, వరదలు, భూకంపాల వల్ల వందలాది మంది మృతి చెందారు. మృతుల సంఖ్య 248కి చేరిందని, మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు శనివారం వెల్లడించారు. ప్రభావిత ప్రాంతాల నుంచి మృతదేహాలను వెలికితీసేందుకు రెస్క్యూ సిబ్బంది తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రకృతి ప్రకోపానికి రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. కమ్యూనికేషన్ లైన్లు తెగిపడిపోయాయి. ఉత్తర సుమత్రా ప్రావిన్స్‌లోని సెంట్రల్ తపనులి జిల్లాకు, ఇతర ప్రాంతాలకు విమానాల ద్వారా అధికారులు సహాయాన్ని అందిస్తున్నారు. దెబ్బతిన్న వంతెనలు, రోడ్లు, భారీ పరికరాలు లేకపోవడం వల్ల సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. పశ్చిమ సుమత్రాలోని అగామ్ జిల్లాలో సహాయక సిబ్బంది ఎక్కువ మృతదేహాలను వెలికి తీశారు. మృతుల సంఖ్య 248కి పెరిగింది. వందమందికిపైగా గల్లంతయ్యారని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది.

కాగా, గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఉత్తర సుమత్రా ప్రావిన్స్‌లో నదులు పొంగిపొర్లాయి. దీంతో వందలాది ఇళ్లు నీటమునిగాయి. దాదాపు మూడు వేల మంది నిరాశ్రయులయ్యారు. వీరంతా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహాయక శిబిరాల్లో తలదాచుకుంటున్నారు.

## ఢిల్లీలో వెరీ పూర్ కేటగిరిలోనే గాలి నాణ్యతలు



**తెలుగు గళం న్యూఢిల్లీ** దేశ రాజధాని ఢిల్లీలో వెరీ పూర్ కేటగిరీలోనే గాలి నాణ్యతలు నమోదయ్యాయి. బుధవారం ఉదయం ఎక్యూఐ 332 వద్ద నమోదైంది. దీంతో ఎక్యూఐ స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెరీ పూర్ కేటగిరీలో వర్గీకరించింది. శుక్రవారం ఎక్యూఐ 369 వద్ద నమోదైంది. గాలి నాణ్యతలు కొంత మెరుగుపడి.. గరిష్ట ఉష్ణోగ్రతలు 25 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది.

## బిఎంసి ఓటర్ల జాబితాలో 11 లక్షల మంది నకిలీ ఓటర్లు : కాంగ్రెస్



**తెలుగు గళం ముంబయి**

బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బిఎంసి) ఎన్నికల కోసం శుక్రవారం విడుదల చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలో 11 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని ముంబై కాంగ్రెస్ ఆరోపించింది. ముంబై కాంగ్రెస్ అధ్యక్షురాలు వర్ష గైక్వాడ్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి.. ఈ చర్యలపై తక్షణమే వివరణ ఇవ్వాలని కోరింది. జిల్లా కలెక్టర్లు, పౌర డిప్యూటీ కమిషనర్లు కూడా నకిలీ పేర్లను గానీ, వాటిని పరిష్కరించే విధానాన్ని వివరించలేకపోయారని గైక్వాడ్ పేర్కొన్నారు. కాగా, ఈ విషయంపై గైక్వాడ్ మాట్లాడుతూ.. 'నకిలీ ఓటర్ల నుండి అఫిడవిట్లు అవసరం కావచ్చు అని అధికారులు చెబుతున్నారు. ఇది మరింత గందరగోళాన్ని సృష్టిస్తుంది. ఓటర్ల సంఖ్యను తగ్గిస్తుంది. ఈ విషయంపై అధికారులు పౌరులను అనవసర వేధింపులకు గురి చేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి, బృహాన్ ముంబయి కార్పొరేషన్ పరిపాలన మధ్య సరైన సమన్వయం లేకుండానే తాజా ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలయింది. తొమ్మిది సంవత్సరాలుగా వార్డులోని ఓటర్ల జాబితా తాజాపరచలేదు. అక్టోబర్ 2024 నుండి ఓటర్ల జాబితా ప్రచురించలేదు. ఇప్పుడు, ధారవి, అంధేరి, కండివాలి వంటి ప్రాంతాలలో ఏడు వేల నుండి 9 వేల మంది పేర్లు ఒక వార్డు నుండి మరొక వార్డుకు మార్చారు. దీనిపై రాష్ట్ర ఎన్నికల సంఘం లేదా పౌర సంస్థ కూడా స్పష్టం చేయలేదు. రాష్ట్ర ఎన్నికల సంఘం నకిలీ ఓటర్ల జాబితాను ప్రచురించాలి. ప్రతి నకిలీ ఓటరుకు సంబంధించి ఎంట్రీ ఎక్కడ జరిగిందనే వంటి విషయాలను బహిర్గతం చేయాలి. ఎన్నికల కమిషన్ బిఎంసికి కొన్ని ఆదేశాలు జారీ చేసింది. వీటిని ఆలస్యం చేయకుండా అమలు చేయాలని వర్ష గైక్వాడ్ డిమాండ్ చేశారు. దీనిపై మరోసారి చర్చించడానికి శనివారం కాంగ్రెస్ ప్రతినిధి బృందం ముంబై కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం కానుంది.

## ఉత్తర్వులను డిసెంబర్ 16కి వాయిదా వేసిన ఢిల్లీ కోర్టు



**తెలుగు గళం న్యూఢిల్లీ**

నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దాఖలుచేసిన ఛార్జిషీట్‌ను శనివారం ఢిల్లీ కోర్టు పరిగణనలోకి తీసుకుని, దీనిపై తదుపరి ఉత్తర్వులను వాయిదా వేసింది. ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగే ఈ కేసులో తదుపరి ఉత్తర్వులను డిసెంబర్ 16 వరకు వాయిదా వేశారు. కాంగ్రెస్ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీలతోపాటు, ఆ పార్టీ సీనియర్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడా, యంగ్ ఇండియన్ అనే ప్రైవేటు కంపెనీపై ఇడి మనీలాండరింగ్ ఆరోపణలు చేసింది. నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను ప్రచురించే అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఎజెఎల్)కు చెందిన సుమారు రెండు వేల కోట్ల ఆస్తులను వీరు అక్రమంగా సంపాదించుకున్నారని ఇడి ఆరోపించింది. యంగ్ ఇండియన్ కంపెనీలో గాంధీ కుటుంబం 76 శాతం వాటాలను కలిగి ఉందని, ఆ సంస్థ 90 కోట్ల రుణానికి బదులుగా ఎజెఎల్ కంపెనీ ఆస్తులను మోసపూరితంగా ఆక్రమించిందని ఇడి ఆరోపించింది. ఈ ఛార్జిషీట్‌లో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, శ్యామ్‌పిట్రోడా, దుబే, సునీల్ భండారి, యంగ్ ఇండియన్, డోటెక్స్ మర్చండైజ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేర్లు ఉన్నాయి.

## తెలంగాణ సిఎంను కలిసిన సినీనటుడు శుభలేఖ సుధాకర్



**తెలుగు గళం తెలంగాణ** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీనటుడు శుభలేఖ సుధాకర్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డిసెంబర్ 15 న రవీంద్రభారతి ప్రాంగణంలో నిర్వహించే గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రిని అధికారికంగా ఆహ్వానించారు. రవీంద్రభారతి ఆవరణలో విగ్రహ స్థాపనకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినందుకు ఎస్పీ బాలు కుటుంబం తరఫున సుధాకర్, సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కఅతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం : సిఎం చంద్రబాబు



**తెలుగు గళం**

**అమరావతి** రాష్ట్రంలో మూడు ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు శనివారం మీడియాతో సిఎం ఇష్టాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ %%. మూడు ప్రాంతాల అభివృద్ధి కోసం జోన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాజధాని రైతులంతా ఒకే గొడుగు కిందకు రావాలని పిలుపునిచ్చారు. అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులంతా అమరావతి ప్రాంత అభివృద్ధి అసోసియేషన్ కిందకు రావాలని సూచించారు. రాజధాని రైతులంతా జేఏసీగా ఏర్పడితే వారితో సంప్రదిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు

## శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులు..

### మంత్రి లోకేశ్ సాయం



**తెలుగు గళం**

**అమరావతి** దిత్వా తుపాను కారణంగా శ్రీలంకలో చిక్కుకుపోయిన తెలుగు పర్యాటకులను స్వదేశానికి రప్పించేందుకు మంత్రి లోకేశ్ చర్యలు తీసుకున్నారు. తెనాలి, హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, విశాఖ ప్రాంతాలకు చెందిన 25 మంది తెలుగు పర్యాటకులు ఏడు రోజుల పర్యటన నిమిత్తం శ్రీలంకకు వెళ్లారు. తుపాను కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. తమను భారత్‌కు తీసుకురావాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. విమానాలూ రద్దయ్యాయని వారి దష్టికి తీసుకెళ్లారు. శ్రీలంకలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలుగు ప్రజల విజ్ఞప్తిపై మంత్రి లోకేశ్ స్పందించారు. త్వరితగతిన భారత్‌కు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈమేరకు తన కార్యాలయానికి ఆదేశాలు జారీ చేశారు. కొలంబో, చెన్నై అధికారులతో తక్షణమే సమన్వయం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చిక్కుకున్న ప్రయాణికులకు అవసరమైన సాయాన్ని అందించాలన్నారు.

## తీవ్ర జ్వరంతో..

### ఒకే కుటుంబంలో ముగ్గురు చిన్నారులు మృతి



**తెలుగు గళం లక్నో**

ఉత్తరప్రదేశ్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. తీవ్ర జ్వరంతో బాధ పడుతూ గంటల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. ఈ ఘటనపై అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. నెబువా నౌరంగియా బ్లాక్‌లోని గులార్హియా తోలా గ్రామంలో పింటు గౌర్ అనే వ్యక్తి కుమార్తె మంజు(7) వారం క్రితం అనారోగ్యానికి గురైంది. స్థానిక వైద్యుడి వద్ద చికిత్స అందించినప్పటికీ బాలిక కోలుకోలేదు. ఈ క్రమంలో మరో ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆ తర్వాత కొన్ని గంటలకే గౌర్‌కు చెందిన చిన్న కుమార్తె ఖుషి (3), కుమారుడు కృష్ణ (5) జ్వరంతో మృతి చెందారు. దీంతో వైద్యశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి.. గ్రామంలోని మిగిలిన పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే చిన్నారుల మృతికి గల కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు.

# స్థానిక సంస్థ ఎన్నికలలో కాషాయం జండా ఎగరాలి..

- అన్ని స్థానాలలో పోటీకి సిద్ధం
- మండల అధ్యక్షులు చల్లా నాగులు.
- ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు



**తెలుగు గళం న్యూస్ జనగామ** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాలలో పోటీకి సిద్ధంగా ఉన్నామని తల్లాడ మండల అధ్యక్షుడు చల్ల నాగులు తెలిపారు. శనివారం అధ్యక్షుడు చల్ల నాగుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు హాజరై నాయకులకు దిశ నిర్దేశం చేశారు. రానున్న పంచాయతీ ఎన్నికలలో పంచాయతీ నుంచి బిజెపి పార్టీ ప్రతిష్టకు కావలసిన పనులు చేశారు. అధ్యక్షుడు చల్లా నాగులు మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఎమ్మెల్యే స్థానాలలో పోటీకి సిద్ధంగా ఉ ఒదని, మండల ప్రజలు బిజెపి పార్టీ పట్ల సానుకూలంగా ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు స్థానిక సంస్థలలో విజయం కోసం కృషి చేయాలని పార్టీ ప్రతిష్టకు మరింత సాయ సహకారాలు అందించి మండలంలో కాషాయం జెండా ఎగరాలని పంచాయతీలకు నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచే నిధులు వస్తాయని బిజెపి పార్టీని పంచాయతీలలో గెలిపిస్తే మరింత వేగవంతంగా అభివృద్ధి చెందుతాయాని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉ పాధ్యక్షులు గన్న మిశ్రా జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి జిల్లా కౌన్సిల్ నెంబర్ గాదె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శి రాయల రమేష్, పెరికకిరణ్ ఉ పాధ్యక్షులు వేము రజిత మండల కార్యదర్శిగా చల్ల నరేష్ తమ్మిశెట్టి కృష్ణ మండల నాయకులు చౌద నాగేశ్వరరావు కటిక నరసింహారావు మర్సకట్ల బాబురావు,సాయి కృష్ణ సంగీతం సాయి చందు గుండెల గురునాథ మండల నాయకులు పాల్గొనడం జరిగిందిసాయి చందు గుండెల గురునాథ మండల నాయకులు పాల్గొనడం జరిగింది

# రేగొండలో బిఆర్ఎస్ అభ్యర్థి వజ్ర-బిక్షపతి నామినేషన్

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ** రేగొండ గ్రామ సర్పంచ్ పదవికి బిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థిగా నిలుస్తున్న శ్రీమతి కోలెపాక వజ్ర-బిక్షపతి ఈరోజు ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమం సందర్భంగా పార్టీ కార్యకర్తలు,నాయకులు పెద్ద ఎత్తున హాజరై తమ మద్దతును ప్రకటించారు. అభ్యర్థితో కలిసి రేగొండ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోగుల చంద్రకర్, గుర్రల సుమన్ రెడ్డి,ఏనుగు లింగారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పావిరెడ్డి, మూలముల్లా విజేందర్ రెడ్డి,వత్తి బుచ్చిరెడ్డి, బండ బుచ్చిరెడ్డి,గంగుల రాజు, గజ్జెల సురేష్,గజ్జెల నరేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బిఆర్ఎస్ యూత్



నాయకులు మాడగాని నరేష్, తడకా శ్రీకాంత్, గజ్జెల రామకృష్ణ భారీ సంఖ్యలో కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై వజ్ర-బిక్షపతికి అభినందనలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమర్పణ భావంతో పని చేస్తానని అభ్యర్థి ఈ సందర్భం గా తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం అవుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

# అతివేగంగా దూసుకొచ్చిన టిప్పర్ ఢీకొని మహిళ మృతి

- కొంపల్లి సమీపంలో విషాద ఘటన
- కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి** అతివేగంగా వచ్చి ఢీకొట్టిన టిప్పర్ లారీ కారణంగా ఓ మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటన భూపాలపల్లి రూరల్ పరిధిలోని కొంపల్లి గ్రామం సమీపంలో శనివారం ఉదయం చోటుచేసుకుంది. భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుడెప్పాడ్ గ్రామానికి చెందిన గంప సమ్మక్క తన మనవరాలిని చూడటానికి ఈ నెల 26న గుడ్డాడ్‌పల్లి గ్రామానికి వెళ్లి, శనివారం తిరిగి ఇంటికి వెళ్లేందుకు తన మనవడు సంతోష్ నడుపుతున్న టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై భూపాలపల్లి వైపు ప్రయాణం ప్రారంభించారు. ఈ క్రమంలో కొంపల్లి వైపు నుంచి కంకర లోడ్‌తో అతివేగంగా వస్తున్న టిప్పర్ లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఢీకొట్టిన సమయంలో సమ్మక్క వాహనం పైనుండి కింద పడగా,లారీ చక్రం ఆమె తలపై నుంచి దూసుకెళ్లింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందని సీఐ తెలిపారు. అజాగ్రత్తగా, అతివేగంగా వాహనం నడపడం వల్లే ప్రమాదం సంభవించినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతురాలు కుమారుడు గంప శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, లారీని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్ తెలిపారు. మృతురాలి మరణంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పార్టీ పట్ల సానుకూలంగా ఓటు వేసేందుకు సిద్ధంగా

# బీఆర్ఎస్ ఎంపీటీసీ సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక



**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి చిట్యాల** భూపాలపల్లి మంజూరునగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈరోజు (శనివారం) సాయంత్రం చిట్యాల మండలం ఎంపీటీసీ%-%1 సభ్యులు కట్కూరి పద్మ, నరేందర్ బీఆర్ఎస్ పార్టీని వీడి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన నాయకులు మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రయోజనం చేకూరిస్తున్నాయని, ప్రజల మన్ననలు పొందుతున్నాయని అన్నారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు,ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ,పేదల సంక్షేమ పథకాలు ప్రజల్లో నమ్మకం పెంచాయని, ఆ విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన పద్మ%-%నరేందర్‌లను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ%-%అభివృద్ధి కార్యక్రమాలు మరింత బలపడేందుకు నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపై పని చేయాలని పిలుపునిచ్చారు. చేరిక కార్యక్రమంలో చిట్యాల మండలానికి చెందిన కాంగ్రెస్ కీలక నేతలు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బసవపున్నయ్యను టీడబ్ల్యూజేఎఫ్ జనరల్ సెక్రటరీగా పరిగనించొద్దు

**-టీడబ్ల్యూజేఎఫ్ నుంచి అతనిని తొలగించాం**

**-ప్రభుత్వానికి,అధికారులకు టీడబ్ల్యూజేఎఫ్ నేతల ఫిర్యాదు**



**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్,నవంబర్ 29** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నుంచి శాశ్వతంగా తొలగించిన బసవపున్నయ్యను ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా పరిగణించవద్దని ప్రభుత్వానికి,అధికారులకు పలువురు టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక సభ్యులు విజ్ఞప్తి చేశారు. తాము ఫెడరేషన్ నుంచి తప్పించినప్పటికీ,బసవపున్నయ్య ఇప్పటికీ తాను ప్రధాన కార్యదర్శినేనని చెబుతూ అధికారులను తప్పుదారి పట్టిస్తున్నాడని ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య,ఐఎఫ్‌డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం,కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్,బండి విజయ్‌కుమార్,తన్నీరు శ్రీనివాస్ తదితరులు కార్మిక శాఖ కమిషనర్,సంయుక్త కమిషనర్,సమాచార-పౌర సంబంధాల శాఖ కమిషనర్,మీడియా అకాడమీ కార్యదర్శులకు ఫిర్యాదు పత్రాలను అందజేశారు. సంఘంలో ప్రధాన కార్యదర్శిగా ఉన్న బసవపున్నయ్య పలు అవకతవకలు,అక్రమాలు,బైలాల ఉల్లంఘనలు,చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడుతున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఈ నెల 15న జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ-కౌన్సిల్ సమావేశంలో ఆయనను సంఘం నుంచి శాశ్వతంగా తొలగించినట్లు వెల్లడించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన రాష్ట్ర మహాసభ,ఎన్నికలను కావాలనే వాయిదా వేస్తూ,రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగిసినా జనరల్ బాడీ సమావేశం పెట్టలేదని వివరించారు. అధ్యక్షుడు వరుసగా మూడు సార్లు లిఖితపూర్వక నోటీసులు పంపినా బసవపున్నయ్య స్పందించకపోవడంతో చివరికి నవంబర్ 12న లీగల్ నోటీసు పంపాల్సి వచ్చిందని తెలిపారు. పదేళ్లుగా సంఘం ఆర్థిక లావాదేవీల లెక్కలు చూపకుండా తప్పించుకునే ప్రయత్నం చేసినట్టు కూడా ఆరోపించారు. రాష్ట్ర కమిటీ కాలపరిమితి ముగియడం వల్ల దాన్ని రద్దు చేసి రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్టు. బసవపున్నయ్యకు టీడబ్ల్యూజేఎఫ్‌తో ఇకపై ఎలాంటి సంబంధం లేదని,ఆయనను ప్రధాన కార్యదర్శిగానీ,సభ్యునిగానీ పరిగణించవద్దని ప్రభుత్వాన్ని,అధికారులను స్పష్టంగా కోరారు.

# సర్పంచ్ ఎన్నికల బరిలోకి ఎస్సై వెంకటేశ్వర్లు ఉద్యోగానికి రాజీనామా

**తెలుగు గళం న్యూస్ సూర్యాపేట కోదాడ్ల** సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఎస్సై పులి వెంకటేశ్వర్లు స్వచ్ఛంద పదవీ విరమణ(విఆర్ఎస్) తీసుకున్నారు. తన డ్యూటీ పూర్తి కావడానికి ఇంకా ఐదు నెలలు మాత్రమే మిగిలి ఉండగా, ప్రజాసేవ లక్ష్యంగా ఉద్యోగానికి రాజీనామా చేయడం జిల్లా పోలీసు వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు,తాను పుట్టి పెరిగిన ఊరిలో ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో సర్పంచ్‌గా పోటీకి సిద్ధమవుతున్నట్లు వెల్లడించారు. గ్రామ అభివృద్ధి, పారదర్శక పరిపాలన, ప్రజా అవసరాలు తీర్చడమే తన ధ్యేయమని ఆయన తెలిపారు. వీరిని గ్రామస్థులు, స్నేహితులు అభినందిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన పోటీ గ్రామ రాజకీయాలకు కొత్త ఉత్సాహాన్ని తీసుకురానుందని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు.



# మావోయిస్టుల బంద్ ముందస్తు హెచ్చరిక - ఏజెన్సీలో హై అలర్ట్



**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్ డెస్క్** అల్లూరి సీతారామరాజు భద్రాద్రి జిల్లాల్లో ఏజెన్సీ ప్రాంతాల్లో హై అలర్ట్ జారీ అయింది. ఈ నెల 18, 19 తేదీల్లో మారేడుమిల్లి అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్లలో హిడ్మా సహా పలువురు మావోయిస్టులు మృతి చెందిన నేపథ్యంలో, మావోయిస్టులు నేడు (30వ తేదీ) బంద్‌కు పిలుపునిచ్చారు. బంద్ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు లోతట్టు ప్రదేశాల్లో పర్యటించవద్దని సూచనలు జారీ చేశారు. ఏజెన్సీ అంతటా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. మరోవైపు భద్రాచలం, పాడేరు, గుత్తేడు, వై.రామవరం సహా పలువురు లోతట్టు ప్రాంతాల్లో ఆర్టీసీ బస్సు సేవలు తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు. బంద్ నేపథ్యంలో ఏజెన్సీలో భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేశారు.

# ఊరి సేవ కోసం అంగన్వాడీ టీచర్ ఉద్యోగానికి రాజీనామా

## సోమ్లాతండా,లక్ష్మతండా గ్రామాల్లో ఇద్దరు మహిళల ధైర్య నిర్ణయంచర్ ఉద్యోగానికి రాజీనామా



**తెలుగు గళం న్యూస్ మహబూబాబాద్** గ్రామాభివృద్ధి పట్ల బాధ్యతతో,ప్రజాసేవ ధ్యేయంగా ఇద్దరు అంగన్వాడీ సిబ్బంది తమ ప్రభుత్వ ఉ ద్యోగాలకు రాజీనామా చేసి సర్పంచ్ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్న విషయం స్థానికంగా చర్చనీయాంశమైంది.

సోమ్లాతండా గ్రామపంచాయతీకి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయబోతున్న అంగన్వాడీ టీచర్ భుక్యా కౌసల్య ఈరోజు తన రాజీనామాను సమర్పించారు. ఆమె మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భుక్యా మురళీనాయక్ సోదరుడు దళ్సింగ్ సతీమణి. గత 37 సంవత్సరాలుగా అంగన్వాడీ టీచర్‌గా సేవలు అందించిన కౌసల్య,ఎన్నికల్లో ప్రజలకు నేరుగా సేవ చేయాలనే సంకల్పంతో ఉద్యోగాన్ని వీడినట్లు తెలిపారు. ఇదే విధంగా, లక్ష్మతండా గ్రామపంచాయతీకి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయనున్న అంగన్వాడీ ఆయా బోడ నీల కూడా ఉద్యోగానికి రాజీనామా చేశారు. ఉమ్మడి పార్వతీగిరి గ్రామానికి చెందిన ఈ ఇద్దరు మహిళలు కౌసల్య, నీల ం ప్రభుత్వ ఉద్యోగాలను పక్కన పెట్టి ప్రజాప్రయోజనాల కోసం ముందుకు రావడం గ్రామ ప్రజల్లో విశేష స్పందనను రేకెత్తించింది. మహిళలు నాయకత్వానికి వస్తుండటాన్ని గ్రామస్తులు అభినందిస్తూ, వీరిని గెలిపించి పంచాయతీ అభివృద్ధికి నాయకత్వం అందించాలనే అభిలాషను వ్యక్తం చేస్తున్నారు. స్థానిక గ్రామాల్లో ఈ రాజీనామాలు, సర్పంచ్ బరిలోకి మహిళల ప్రవేశం ఎన్నికల రంగాన్ని మరింత ఉత్సాహంగా మార్చాయి

SAI BALAJI DIGITALS PVT LTD

# సమయం సరిపోవడంతో టోకెన్లు జారీ చేసిన అధికారులు

**తెలుగు గళం న్యూస్ పర్వతగిరి/ నవంబర్ 29** వరంగల్ జిల్లా పర్వతగిరి స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ దాఖలా చేయడానికి సాయంత్రం 5 గంటల వరకు సమయం మించి పోవడంతో ఈ లోపు వచ్చిన అభ్యర్థులకు టోకెన్లు అందించారు టోకెన్ తీసుకుని లోపలికి వెళ్లిన అభ్యర్థి నామినేషన్ ఏ సమయం వరకైనా



తీసుకునే వెలుసుబాటు కల్పించారు అభ్యర్థులు భారీగా తరలి రావడంతో అధికారులు టోకెన్ సిస్టం జారీ చేశారు.

# దుంపిల్లపల్లి సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దేవరకొండ ప్రభాకర్



**తెలుగు గళం న్యూస్ జయశంకర్ భూపాలపల్లి రేగొండ** దుంపిల్లపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా దేవరకొండ ప్రభాకర్ నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్యాల స్వామి ఆధ్వర్యంలో శనివారం నామినేషన్ ప్రక్రియ జరిగింది. ఈ సందర్భంగా దుగ్యాల స్వామి మాట్లాడుతూ, "భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని పార్టీల నాయకులు ఎరుకల జాతికి ఎస్టి రిజర్వేషన్ ఉన్నప్పటికీ రాజకీయంగా అవకాశాలు ఇవ్వడం లేదు. ఓట్లు మాత్రం కోరుకుంటున్నారు కానీ నాయకత్వ స్థానాలు ఇచ్చే విషయంలో వెనుకంజ వేస్తున్నారు" అని విమర్శించారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు స్వతంత్ర అభ్యర్థిగా ప్రభాకర్‌ను బరిలోకి దింపినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రేగొండ మండల అధ్యక్షులు దేవరకొండ సారంగం, దేవరకొండ ప్రశాంత్, దేవరకొండ అనిల్, చుట్టకుల సురేష్‌తో పాటు పలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అహ్మదీయ్య ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో మంగళూరు యూనివర్సిటీలో పీస్ సెమినార్






**తెలుగు గళం న్యూస్**
**మంగళూరు,నవంబర్ 29**
అహ్మదీయ్య ముస్లిం కమ్యూనిటీ ఆధ్వర్యంలో మంగళూరు యూనివర్సిటీలో శాంతి సెమినార్ శనివారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభోత్సవంలో రాజకీయ శాస్త్ర విభాగం మాజీ ప్రొఫెసర్ డాక్టర్ దయానంద నాయక్ మాట్లాడుతూ...ప్రపంచవ్యాప్తంగా అన్యాయం,సంఘర్షణలు పెరుగుతున్న నేపథ్యంలో వ్యక్తిగత శాంతి నుండి ప్రపంచ శాంతి వరకు సమగ్ర శాంతి అవసరం మరింత పెరిగిందని పేర్కొన్నారు.యూనివర్సిటీ కాలేజ్ మంగళూరు ప్రిన్సిపాల్ డాక్టర్ గణపతి గౌడ మాట్లాడుతూ..విద్యాసంస్థలు భయరహిత వాతావరణంగా ఉండాలని,విద్యార్థుల్లో శాంతి-సహన భావాలను పెంపొందించడంలో ఇలాంటి సెమినార్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.అనంతరం అహ్మదీయ్య ముస్లిం కమ్యూనిటీ చేపడుతున్న ప్రపంచవ్యాప్త మానవతా సేవలపై డాక్యుమెంటరీ ప్రదర్శించబడింది.అహ్మదీయ్య ముస్లిం కమ్యూనిటీ ఇండియా మాజీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షిరాజ్ అహ్మద్ కమ్యూనిటీ 136 ఏళ్లలో 220 కంటే ఎక్కువ దేశాల్లో సేవా కార్యక్రమాలు విస్తరించిందని తెలిపారు.సృష్టిపై ప్రేమ%-%సానుభూతి,విద్యకు ఉన్న ప్రాధాన్యత వంటి ఇస్లామీయ బోధనలను వివరించారు.అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అమ్మాయిల్లో 99% అక్షరాస్యత సాధించడం
కమ్యూనిటీ ప్రధాన ధ్యేయమని చెప్పారు.సెంట్ అలోయ్సియస్ డీమ్డ్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రోనాల్డ్ నజరెత్ శాంతి అనేది హృదయభాష అని,దయ-మానవత్వం విద్యకు అంతర్భాగాలని చెప్పారు.విద్య అంటే డిగ్రీ కలిగించడం మాత్రమే కాదు,మనసు-హృదయం మార్పుకు దారి తీసే ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు.రోష్ని నిలయ స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్ డీన్ డాక్టర్ మీనా జూలియట్ మాంటీరో క్లాస్‌రూమ్‌లో శాంతి వాతావరణం ఏర్పడాలంటే సహానుభూతి,ప్రేమ,క్షమ వంటి విలువలపై దృష్టి పెట్టాలని సూచించారు.పిల్లల సమస్యలను వ్యక్తుల సమస్యలుగా కాకుండా భావోద్వేగాల దృష్టికోణంలో చూడాలని పేర్కొన్నారు.కొడగు విశ్వవిద్యాలయ అధ్యాపకుడు సుదర్శన్ కుమార్ ప్రపంచవ్యాప్తంగా పాలస్తీనా,ఉక్రెయిన్,గల్ఫ్,ఆఫ్రికా ప్రాంతాల్లో జరుగుతున్న యుద్ధాల ప్రభావం విద్యపై ఎంత తీవ్రమైనదో వివరించారు.ఎన్ఎస్ఎస్,ఎన్ సి సి రెడ్ క్రాస్ విద్యార్థులు శాంతి రాయబారులవ్వాలని పిలుపునిచ్చారు.డాక్టర్ ఎం.వి.శెట్టి కాలేజీ లెక్చరర్ ప్రజ్ఞ కృష్ణన్ మణిపూర్ అల్లర్లకు కారణమైన తప్పుడు సమాచారాన్ని ఉదాహరణగా చూపుతూ,నిర్ధారణ లేని వార్తలను పంచరాదని విద్యార్థులకు సూచించారు.విద్య వరస్పర అవగాహనను పెంపొందిస్తుందని,యువత శాంతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.సెమినార్‌లో ప్రశ్న-సమాధానాల కార్యక్రమం కూడా నిర్వహించారు.వక్తలు విద్యతో పాటు నైతిక-ఆధ్యాత్మిక విలువలు కలిసినప్పుడే సమగ్ర శాంతి సాధ్యమని అభిప్రాయపడ్డారు.ప్రపంచ యుద్ధం అనంతరం జపాన్‌లో వచ్చిన మార్పులు ఇందుకు ఉదాహరణగా ప్రస్తావించారు.కార్యక్రమానికి హాజరైన అతిథులను అహ్మదీయ్య ముస్లిం కమ్యూనిటీ సన్మానించి పుస్తకాలు,మెమెంటోలు అందజేసింది.జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.ఈ కార్యక్రమం ప్రజాసంబంధాల ప్రతినిధి కర్ణాటక సి జి సోహెల్,మరియు మంగళూరు అహిమదియా ముస్లిం కమ్యూనిటీ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జరిగింది.

## మంత్రులను కలిసిన డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్, పీసీసీ సభ్యులు డా.లక్ష్మీనారాయణ నాయక్



**తెలుగు గళం జనగామ నవంబర్ 29**
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఉమ్మడి వరంగల్ ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి,భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డిని జనగాం డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్,పీసీసీ సభ్యులు డా.లక్ష్మీనారాయణ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇద్దరు నేతలు పెద్దలకు ధన్యవాదాలు తెలియజేసి,వారి ఆశీర్వాదాలు అందుకున్నారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను స్థానిక స్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులు ఈ భేటీలో అభిప్రాయపడ్డారు.

## యువ నాయకత్వాన్ని ముందుకు తీసుకొస్తున్న నల్లబెల్లి గ్రామస్తులు

### కాంగ్రెస్ అభ్యర్థిని బలపరుస్తూ నామినేషన్ దాఖలు చేయించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తెలుగు గళం న్యూస్**
**వర్ధన్నపేట/నవంబర్ 29**
వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి మేజర్ గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బిర్రు మౌనిక %-% రాజు కు మద్దతుగా నిర్వహించిన నామినేషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. భారీ సంఖ్యలో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జనసంద్రోహంగా ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేయించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాలవేసి నామినేషన్ ర్యాలీ ప్రారంభించారు
ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ:
నల్లబెల్లి మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ ప్రజల ఆశీర్వాదం ఉంది. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, మౌలిక వసతులు, పేదల సంక్షేమం వంటి అంశాల్లో కాంగ్రెస్ పాలనలోనే వేగవంతమైన అభివృద్ధి జరుగుతుంది.బిర్రు మౌనిక %-% రాజు గారు ప్రజల మధ్యే పెరిగిన యువ నాయకుడు. గ్రామ సమస్యలను దగ్గర నుంచి చూసి, పరిష్కరించే పట్టుదల ఉన్న వ్యక్తి. నిజాయితీ, సేవాభావంతో గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించే అభ్యర్థిని కాంగ్రెస్ పార్టీ మీ ముందుకు తీసుకొచ్చింది.నల్లబెల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు నా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి అందాలంటే గ్రామ స్థాయిలో బలమైన నాయకత్వం అవసరం. ఈ ఎన్నికల్లో భారీ మెజారిటీతో బిర్రు మౌనిక %-% రాజు గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు ఇవ్వాలని గ్రామ ప్రజలను హృదయపూర్వకంగా కోరుతున్నాను'' అని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రు తండ,రామోజీ కుమ్మరి గూడెం తండా లు ఏకగ్రీవం

### గ్రామపంచాయతీలు ఏకగ్రీవం ప్రజాస్వామ్యానికి చిరునామా అని తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు



**తెలుగు గళం న్యూస్**
**వర్ధన్నపేట/నవంబర్ 29**
వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండల పరిధిలోని చంద్రు తండ సర్పంచ్ అభ్యర్థి భూక్యా నీల %-% రవి, అలాగే రామోజీ కుమ్మరి గూడెం తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూక్యా సుశీల %-% శంకర్ గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా కైవసం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులు నేడు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ:గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా కావడం అనేది ఐక్యతకు, ప్రజల నమ్మకానికి నిదర్శనం. చంద్రు తండ, రామోజీ కుమ్మరి గూడెం తండా గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నా పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది.ప్రాథమిక మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి పనుల కోసం నా ఎస్.డి.ఎఫ్. నిధుల నుండి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలి'' అని తెలిపారు.అనంతరం సర్పంచ్ అభ్యర్థులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, గ్రామ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.

## నర్మెట్ట మండలం కన్నెబోయినగూడెంలో కాంగ్రెస్ నేతల బారాస పార్టీలో చేరిక



**తెలుగు గళం న్యూస్ నర్మెట్ట నవంబర్ 29**
జనగామ జిల్లా నర్మెట్ట మండలం కన్నెబోయిన గూడెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం బారాస పార్టీలో చేరారు.జనగామ శాసనసభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.బారాస పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ నాయకులు బానోత్ లక్ష్మణ్,బానోత్ రవి,బానోత్ సంతోష్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే పల్లా ఆశాభావం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై టిడబ్ల్యూజేఎఫ్ వినతి పత్రాలు



**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్**
అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాల కేటాయింపు తదితర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ప్రతినిధులు ఈరోజు ఐ అండ్ పిఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కిషోర్ బాబు, జాయింట్ డైరెక్టర్ జగన్‌లను కలిసి వినతి పత్రాలు అందజేశారు.ఇటీవలి రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లకు కూడా ఇదే అంశాలపై వినతిపత్రాలు ఇచ్చిన విషయం తెలిసిందే. దాని భాగంగా ఈరోజు నగరంలోని ఐ అండ్ పిఆర్ ఉన్నతాధికారులకు కూడా సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ సీనియర్ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అడ్ హాక్ కమిటీ కన్వీనర్ పిల్లి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బసవ పున్నయ్య, నాయకులు చంద్రశేఖర్, రాజశేఖర్, హాష్మీ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపల్లిలో సర్పంచ్ బరిలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు

### యువత రాజకీయాల్లో రాణించాలి -విద్యార్థి నాయకుడు కుమ్మరి శ్రీనాథ్



**తెలుగు గళం న్యూస్ హన్మకొండ నవంబర్ 29**
చింతలపల్లి గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా కాకతీయ యూనివర్సిటీ మాజీ విద్యార్థి నాయకుడు కుమ్మరి శ్రీనాథ్ నేడు నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాకతీయ యూనివర్సిటీ వేదికగా విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించినట్లు ఆయన గుర్తుచేసుకున్నారు.పేద విద్యార్థులకు సహాయాలు అందించడం,నిరుద్యోగుల సమస్యలపై ప్రశ్నలు లేవనెత్తడం తనకు ఉద్యమాల ద్వారా వచ్చిన అనుభవమని [illegible] రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లు,నిరుద్యోగాలకు ఉద్యోగాల విషయంలో గత టీఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యార్థులను మోసం చేశాయని విమర్శించారు.అవినీతి,అక్రమాలు చేసే రాజకీయ పార్టీలను ఎదుర్కోవాలంటే యువత రాజకీయాల్లోకి వచ్చి రాణించాల్సిన అవసరం ఉందని శ్రీనాథ్ పిలుపునిచ్చారు.గ్రామ ప్రజలు తమను ఆశీర్వదిస్తే కుల,మత,వర్గ భేదం లేకుండా అందరికీ చేరువగా ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## పలు గ్రామాల్లో నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు



**తెలుగు గళం న్యూస్**
**వర్ధన్నపేట/నవంబర్ 29**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద, దమ్మన్నపేట, ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు..ఈ సందర్భంగా అభ్యర్థులతో కలిసి నామినేషన్‌లు అధికారికంగా దాఖలు చేయించి, వారికి పూర్తి మద్దతు ప్రకటించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.


SWECHA
A COMPLETE WOMEN'S FASHION WEAR

SAI BALAJI DIGITALS PVT LTD

# చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**తెలుగు గళం న్యూస్** చారిత్రాత్మక వేడుకకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి 'డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ' ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై శనివారం యూనివర్సిటీ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రతిష్టాత్మకంగా, ఎలాంటి లోపాలూ లేకుండా నిర్వహించేందుకు ప్రతి శాఖ అత్యంత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని కలెక్టర్ స్పష్టం చేశారు.

కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటలకు ఐడిఓసి కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్‌లో హెలికాప్టర్ ల్యాండింగ్ ఉంటుందని, హెలిపాడ్ పరిసరాల్లో గ్రీన్ రూమ్ వాహనం, భద్రతా చర్యలు, పరిశుభ్రత వంటి అంశాలను కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్టేట్ చాంబర్ వద్ద కూడా పరిశుభ్రతను నిర్ధారించి సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ శిలాఫలకం వద్దకు చేరుకునే వివిఐపీల రవాణా కోసం మినీ బస్సులు ఏర్పాటు చేసి, ఈ ప్రక్రియను పాల్వంచ తాసిల్దార్ పర్యవేక్షించాలని ఆదేశించారు. శిలాఫలకం వద్ద పూల అలంకరణ, గ్రీన్ మ్యాట్ ఏర్పాట్లు, వీఐపీల ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు ఉండేలా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహించాల్సిన పూజా కార్యక్రమాల ఏర్పాట్లపై కళాశాల ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సింగరేణి మైనింగ్ కాలేజ్ ఏర్పాటుతో ప్రారంభమైన ఈ విద్యాసంస్థ డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా అభివృద్ధి చెందే వరకు జరిగిన చారిత్రాత్మక ఘట్టాలను ప్రతిబింబించేలా ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు కూడా ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో జరగాలని తెలిపారు. వీఐపీల స్వాగతం మరియు సన్మాన కార్యక్రమాల్లో పాల్గొనబోయే విద్యార్థులు, ప్రొఫెసర్లు ముందుగానే ఖరారుచేయాలని సూచించారు. ఉదయం విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు కూడా చేయాలని సూచించారు.

అగ్నిమాపకశాఖ తగిన సంఖ్యలో ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచి అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్యశాఖ అధికారులు హెలిపాడ్, కాన్వాయ్ మార్గం, సభా ప్రాంగణం వద్ద అంబులెన్స్ సేవలు, అత్యవసర వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి తగిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అంతర్గత రహదారుల మరమ్మత్తులు, అకాడమిక్ బ్లాక్ భవనాల వైట్‌వాష్ వంటి మౌలిక పనులను పంచాయతీ శాఖ అత్యవసరంగా పూర్తిచేయాలని పేర్కొన్నారు. రహదారులు, వేదిక, సౌండ్ సిస్టమ్ వంటి పనులు నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి శాఖకు ఆదేశాలు జారీ చేశారు. మిషన్ భగీరథ అధికారులు సభా ప్రాంగణం, గ్యాలరీలలో తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ శాఖ జనరేటర్లు మరియు నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సూచించారు.

సభకు హాజరయ్యే ప్రజలు మరియు విద్యార్థుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక సర్వీసులు నడపాలని సూచించారు. ఇంటర్ కళాశాల, ఐటీఐ, పాలిటెక్నిక్, అశ్వరావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులు, మహిళా సంఘాల సభ్యులు సభలో విచ్చేలా రవాణా శాఖ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు భోజన సదుపాయం మహిళా సంఘాల సభ్యుల సమీకరణ పర్యవేక్షించాల్సిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనను ఆదేశించారు. సభా ప్రాంగణం వద్ద పుట్టగొడుగుల పెంపకం, సోలార్ డ్రైయర్, లైవ్లీహుడ్ ప్రాజెక్టులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అనుమతులు రేపటి కల్లానే పూర్తిచేయాలని, డిసెంబర్ 1 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ సంబంధిత శాఖలను ఆదేశించారు. ప్రోటోకాల్ అమలు, వీఐపి ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షణలో వ్యవహరించాలని సూచించారు.

సమీక్ష అనంతరం కలెక్టర్, ఎస్పీ, అధికారులు కలిసి శిలాఫలకం పరిసరాలు, సభా ప్రాంగణం, వేదిక, రవాణా మార్గాల ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి, తగిన సూచనలు జారీ చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి పర్యటన ఓ కీలక మైలురాయిగా నిలుస్తుందని, ఈ పర్యటనను ఘనవిజయవంతం చేయడానికి శాఖలు సమిష్టిగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ , రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకుగాను భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కార్యక్రమం మొత్తం ప్రోటోకాల్‌కు పూర్తిస్థాయిలో అనుగుణంగా సాగేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని విభాగాల సమన్వయంతో బలమైన భద్రతా ప్రణాళికను సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సీఎం కాన్వాయ్ ఆగే ప్రతి స్థలం, మార్గమధ్య ప్రాంతాలు, సభా ప్రాంగణం, శిలాఫలకం వద్ద ఏర్పాటు చేసిన వేదికల వద్ద సిబ్బందిని తగిన బందోబస్తుతో మోహరించామని వివరించారు.

అలాగే వీఐపీల రాకపోకలకు సంబంధించిన ప్రత్యేక వాహన పాసులు, వాహనాల నిల్వ, ప్రవేశ నియంత్రణ, గేటు నిర్వహణ వంటి అంశాలను ఖచ్చితమైన పరిశీలనతో అమలు చేయనున్నట్టు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సమయంలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఇంటెలిజెన్స్ వింగ్, ట్రాఫిక్ వింగ్, లా అండ్ ఆర్డర్ విభాగాలు పరస్పరం సమన్వయంతో పని చేయనున్నాయని చెప్పారు. సభకు భారీగా వచ్చే ప్రజలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ డైవర్షన్లు, పార్కింగ్ ఏర్పాట్లు ముందుగానే ప్రణాళిక చేసినట్టు తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ విద్యా చందన, ఆర్డీవో మధు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు త్వరలో పరిష్కారం-పొంగులేటి



మంత్రి పొంగులేటికి టిడబ్ల్యూజేఎఫ్ వినతి

**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్** జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ, రాష్ట్ర సమాచార%–%రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని శనివారం సచివాలయంలో కలిసి వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు అక్రిడిటేషన్ కార్డుల మంజూరు, ప్రభుత్వ ఉద్యోగుల తరహా ఆరోగ్య కార్డులు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా, మహిళా జర్నలిస్టుల రాత్రి రవాణా భద్రత, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ వంటి కీలక అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం ప్రత్యేక అటాక్స్ కమిటీ, రాష్ట్ర%–%జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీల ఏర్పాటు కూడా కోరారు. సమస్యలపై దాదాపు గంటపాటు ప్రతినిధులతో మంత్రి చర్చించారు.

త్వరలో జర్నలిస్టు సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతాం అని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. ఇందుకు ముందుగా టిడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు సమాచార శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డి.ఎస్. జగన్‌లకు కూడా వినతిపత్రాలు అందజేశారు.

# మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టాలి : కలెక్టర్



**తెలుగు గళం న్యూస్ పార్వతీపురం** జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణాను, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో డ్రగ్స్, గంజాయి నివారణపై మైకు ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. ఇందుకోసం ప్రతీ 10 ఇళ్లకు ఒక వాలంటీరును ఏర్పాటు చేసుకొని ప్రచారం నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రతి కళాశాలలోని విద్యార్థులకు డ్రగ్స్ అక్రమ రవాణా, గంజాయి, మత్తు పదార్థాల నివారణ పట్ల అధ్యాపకుల ద్వారా చైతన్యపర్చాలని చెప్పారు. గ్రామస్థాయిలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా, నివారణ, అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాలు నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ, జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాలు కలెక్టర్, ఎస్పీ ఎస్‌వి మాధవ్‌రెడ్డి అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సంతలు జరిగే ప్రదేశాలు, షాపులు వద్ద మత్తు పదార్థాల విక్రయించే వారి వివరాలు అందజేసేలా నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గంజాయి, నాటు సారా వంటి మత్తు పదార్థాలు, బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణా వంటి వాటిపై వేర్వేరుగా సమావేశాలను నిర్వహించకుండా, అందరు అధికారులు సమన్వయం చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే రవాణా, అటవీ, ఆర్‌టిసి, ఎక్సైజ్ తదితర శాఖల ద్వారా నిర్వహిస్తున్న అవగాహన ర్యాలీలు, చైతన్య కార్యక్రమాలను దాడుల్లో పట్టుకున్న సరుకుల వివరాలను తమకు, పోలీస్, సబ్ కలెక్టర్లకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో జరిగిన విషయాలకు స్థానిక సర్పంచ్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్న ఈ విషయాన్ని వివరించాలన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలపై గ్రామ స్థాయిలో విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం రహదారి భద్రతపై మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించాలని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అన్ని పట్టణ రద్దీ ప్రదేశాల్లో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఎస్‌పి మాట్లాడుతూ జిల్లాలో మత్తు పదార్థాల కట్టడికి చేపడుతున్న కట్టుదిట్టమైన చర్యలను కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో ప్రమాదాలను పూర్తిగా నివారించేందుకు జిల్లా యంత్రాంగంతో కలిసి కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే హెల్మెట్ ధారణ, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపేవారిపై అపరాధ రుసుం విధిస్తున్నట్టు తెలిపారు. బ్లాక్ స్పాట్‌ల వద్ద బోర్డులను ఏర్పాటుచేసి ప్రమాదాలను నివారిస్తున్నామన్నారు. సమావేశంలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, డిఎస్‌పి ఎం.రాంబాబు, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్‌డిఎ పీడీ ఎం.సుధారాణి, జిల్లా పశు సంవర్ధక అధికారి ఎస్.మన్మధరావు, డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కర రావు, సిపిఒ ఎస్.ఎస్.ఆర్.పట్నాయక్, బిసి సంక్షేమాధికారి ఇ.అప్పన్న, జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ. సంతోష్, డిఇఒ బి.రాజకుమార్, జిల్లా రవాణా అధికారి టి.దుర్గాప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి పి.వెంకటేశ్వరరావు, ఇతర జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధికి యువత కృషి చేయాలి

## జెసి రాహుల్ కుమార్ రెడ్డి




**తెలుగు గళం న్యూస్ భీమవరం టౌన్** విద్యార్థులు యువత నిరంతరం స్కిల్స్ అభివృద్ధి చేసుకోవడం నూతన అంశాన్ని కనుగొనడం వంటివి చేస్తే మంచి ఉద్యోగావకాశాలు లభిస్తాయని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. భీమవరం ఎన్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నేషనల్ కెరీర్ సర్వీస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి పి.లోక్మాన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ చదువుతోపాటు నైపుణ్యం ఉంటేనే ఉద్యోగం సంపాదించాలని, దీన్ని ప్రతి యువకుడూ గమనించాలని చెప్పారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిషాంత్ వర్మ మాట్లాడుతూ ఉద్యోగ మేళాలో పాల్గొన్న యువకులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డిస్ట్రిక్ట్ అధికారి వి.లోకమాన్ మాట్లాడుతూ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంతోపాటు వారికి శిక్షణ కూడా అందించేందుకు నియోజకవర్గానికి ఒక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం.జగపతిరాజు, ప్రిన్సిపల్ కెవి.మురళీకృష్ణరాజు, ట్రెయినింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ డీన్ కెఆర్.నత్యనారాయణ, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సిహెచ్ దిలీప్ చక్రవర్తి పాల్గొన్నారు.

# ప్రతి ఎకరాకూ సాగునీరు




**తెలుగు గళం న్యూస్ భీమవరం** రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా రబీ సాగుకు ప్రతి ఎకరాకూ సాగునీరు అందించాలని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 15 నాటికి దాళ్వా సాగు పూర్తయ్యేలా అధికారులు ప్రణాళికలు రూపొందించి అమలు చేసేందుకు కృషి చేయాలన్నారు. స్థానిక కలెక్టరేట్లో శనివారం నీటిపారుదల సలహా మండలి సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రబీ సాగుకు రైతులకు ఎటువంటి నీటి కొరతా లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబర్ ఒకటో తేదీ నుండి దాళ్వా సాగుకు నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ మాసూళ్లు పూర్తయిన చోట రబీ సాగుకు సంబంధించిన పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏప్రిల్ 15 నాటికి రబీ పంట పూర్తిస్థాయిలో రైతుల చేతికొచ్చేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏప్రిల్, మే నెలల్లో పంట కాలువలు, డ్రెయిన్ల మరమ్మతు పనులు పూర్తి చేయాలన్నారు. పిఎసి ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ రబీ సాగులో రైతులకు ఎటువంటి నీటిఎద్దడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కె.మురళీకృష్ణరాజు, వైస్ ఛైర్మన్ గుబ్బల మార్రాజు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించాలని సూచించారు. డిఆర్‌ఒ బి.శివన్నారాయణరెడ్డి, డిపిఒ ఎం.రామనాథరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ ఇఇ యు.రమేష్, ఎఇ వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, డ్రెయినేజీ శాఖల డిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

# నెలాఖరులోగా మరుగుదొడ్ల నిర్మాణం : కలెక్టర్



**తెలుగు గళం న్యూస్ విజయనగరం** సంక్షేమ వసతిగృహాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణాన్ని డిసెంబరు నెలాఖరునాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎన్.రామసుందర్ రెడ్డి ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్మాణంపై జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్లో శనివారం సమీక్ష నిర్వహించారు. బిసి సంక్షేమ వసతి గృహాల్లో 39, సాంఘిక సంక్షేమ వసతిగృహాల్లో 51, ఎపి గురుకులాల్లో 28, అంగన్‌వాడీ కేంద్రాల్లో 147, గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో 26, మొత్తం 291 మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేశామని చెప్పారు. వీటిలో 89 మరుగుదొడ్ల నిర్మాణం సాధ్యం కాదని రద్దు చేయడం జరిగిందన్నారు. మిగిలినవాటిలో 35 మరుగుదొడ్లు పూర్తి అయ్యాయని, 119 నిర్మాణంలో ఉన్నాయని, ఇంకా 48 ప్రారంభించాల్సి ఉందని తెలిపారు. పట్టణ ప్రాంతంలో ఉన్న 21న మరుగుదొడ్లను పబ్లిక్ హెల్త్ ద్వారా నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న 119 మరుగుదొడ్లను డిసెంబరు 15 నాటికి, మిగిలిన వాటి నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ కవిత, సాంఘిక సంక్షేమశాఖ డిడి అన్నపూర్ణ, బిసి సంక్షేమాధికారిణి జ్యోతిశ్రీ, గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

SAI BALAJI DIGITALS PVT LTD

SWECHA
A COMPLETE WOMEN'S FASHION WEAR

# మంత్రి మౌనం



**తెలుగు గళం న్యూస్** మౌనం అర్థ అంగీకారం అంటారు%ా%. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మౌనాన్ని మరి ఏమనుకోవాలి అంటూ జిల్లాలో పబ్లిక్ టాక్ నడుస్తోంది. మంత్రిగారి అనధికారిక పిఎ తనను వేధిస్తున్నాడంటూ సాలూరుకు చెందిన ఓ మహిళ ఎస్పీకి ఫిర్యాదు చేసిన సంగతి జిల్లాలో చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఇందులో మంత్రి కుమారుడి పేరు కూడా ప్రస్తావనకు వచ్చింది. వేధింపుల విషయమై మంత్రికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కూడా బాధిత మహిళ మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారం రచ్చకెక్కి నాలుగు రోజులు కావస్తున్నా మంత్రి మాత్రం మౌనం వీడలేదు. ఈ నేపథ్యంలో మౌనం అర్థ అంగీకారం అన్న సామెతను సాలూరు సహా మన్యం జిల్లాల్లో ఎక్కువ మంది గుర్తు చేస్తున్నారు. ఇంతకీ మంత్రి ఎందుకు నోరు మొదపడం లేదన్నది జిల్లావాసుల నుంచి తలెత్తున్న ప్రశ్న. ఆమె పిఎ అన్న విషయం కాసేపు పక్కనబెడితే%ా%. ఆమె రాష్ట్ర మంత్రి. తన సొంత నియోజకవర్గానికి చెందినసాటి మహిళ అందులోనూ ఆమె కుమారుడిపై ఆరోపణలు చేసింది. ఇటువంటి సందర్భంలో హుందాగా, బాధ్యతగా స్పందించి, అధికార యంత్రాంగానికి దశదిశ నిర్ధేశించడంతోపాటు ప్రజలకు ఒక క్లారిటీ ఇవ్వాల్సిన మంత్రి మౌనం వహించడంతో జనం అరతర్థాలు వెతుకుతున్నారు. నిందితుడు ఆమె పిఎ కావడం అందులోనూ కొడుకు ప్రస్తావన ఉండడం వల్లే మంత్రి సమాధానం చెప్పుకోలేక పోతున్నారా? లేక మహిళల సమస్యలు మంత్రికి చిన్నవిగానో, పనికిమాలినవిగానో కనిపిస్తాయంటూ సందేహాలను వ్యక్తం చేస్తున్నవారు కూడా లేకపోలేదు. గత నెలలో హాస్టల్ విద్యార్థుల మరణాలపైనా తొలుత స్పందించలేదని, ఆ తరువాత మీడియా ముందుకు వచ్చి, లేని వాటర్ ప్లాంట్ ఉన్నట్టుగా బుకాయించారని, మరణాలకు కూడా విద్యార్థులు హాస్టల్ నుంచి ఇళ్లకు వెల్లడం వల్లే జరిగాయనట్టుగా తేల్చేశారని, తాజా సంఘటనపైనా అలాగే వ్యవహరిస్తున్నారు అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. ఒక మహిళ తనకు అన్యాయం జరిగిందంటేనే స్పందించని మంత్రి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎలా చిత్తశుద్ధి ప్రదర్శిస్తారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నవారు కూడా లేకపోలేదు. రైతులు, గిరిజనులకు పెద్దఎత్తున నష్టం జరిగే దుగ్గేరు పంప్డ్ పవర్ ప్రాజెక్టుపైనా మంత్రి మౌనం వీడడం లేదని జనంలో చర్చనడుస్తోంది. మంత్రికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్పందించి మహిళ ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేయించాలని, జనానికి ఒక క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నారు. పంప్డ్ స్టోరేజీపైనా స్పష్టత ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతోంది. మొత్తానికి మంత్రి మౌనం చర్చనీయాశంగా మారింది.

# రెవెన్యూలో పెచ్చుమీరుతున్న ఆగడాలు



**తెలుగు గళం న్యూస్** రాను రాను రెవెన్యూలో అవినీతి, అక్రమాలు, ఆగడాలు పెచ్చుమీరుతున్నాయా? అంటే ఔను అన్నట్టుగానే బయటపడుతున్నాయి వరుస సంఘటనలు. దీంతో, ఏ పని కావాలన్నా చేతులు తడపాల్సి వస్తుందంటూ జనం బెంబేరెత్తిపోతున్నారు. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలకు తోడు గతంలో జరిగిన కొన్ని సందర్భాలు ఇందుకు తార్కాణంగా జనం ఉదహరిస్తున్నారు. కొద్దిరోజుల క్రితం విజయనగరం తహశీల్దార్‌పై పలు గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు అవినీతి ఆరోపణలు చేసిన సంగతి విధితమే. దీనిపై ఈనెల 24వ తేదీన కెఆర్ఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.మురళి బహిరంగ విచారణ కూడా చేశారు. దీనికి కొద్దిరోజులు ముందే కొత్తవలస తహశీల్దార్ అవినీతి ఆరోపణలతో సస్పెండ్‌కు గురయ్యారు. ఆయనగారైతే ఏకంగా బంజరుభూములను లేని ఖాతాలు సృష్టించి మరీ ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేశారట. ఇటువంటి ఆరోపణలతోనే చర్యలకు గురయ్యారు. ఇంకాస్త నెలరోజులు ముందుకు వెళ్తే ప్రభుత్వ భూముల పరిరక్షణలో విఫలమయ్యారని, అక్రమాలకు సహకరించారనే ఆరోపణలతో ఇద్దరు తహశీల్దార్లపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇలా ఒకటా విఆర్‌ఒల స్థాయిలో అయితే అడ్డూ ఆపూ లేకుండా అక్రమాలు సాగుతున్నాయని జిల్లాలో పబ్లిక్‌టాక్. చివరికి భోగాపురం మండలంలో ఏకంగా రికార్డుల ట్యాంపరింగ్ కూడా జరిగిపోయింది. దీనిపై అప్పటి కలెక్టర్ విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక కూడా పంపినట్టు సమాచారం. ఇంకోవైపు తాత తండ్రుల నాటి భూములు, కష్టపడి సంపాదించుకున్న భూములు రక్షించుకోవానికి రెవెన్యూ కార్యాయాల చుట్టూ తిరుగుతున్నవారు కోకొల్లలుగా ఉన్నారు. భూముల వివరాలు ఆన్‌లైన్ పేరిట 2014 -19 మధ్య అప్పటి టిడిపి ప్రభుత్వం చేపట్టిన వెబ్ ల్యాండ్ మొదలుకుని 2019 తరువాత నిర్వహించిన జగనన్న భూ సురక్ష %-% శాశ్వత భూహక్కు పేరిట సర్వే, తాజాగా కూటమి ప్రభుత్వం దానికి కొనసాగింపుగా చేస్తున్న రీసర్వేల వల్ల తాము ఇబ్బందులు పడుతున్నాము తప్ప ఒరిగిందేమీ లేదని జనం చర్చించుకుంటున్నారు. గతంలో పాతిన సరిహద్దు రాళ్లపై అప్పటి సిఎం జగన్మోహన్‌రెడ్డి తన పేరు రాయించుకోవడంతోపాటు ఫోటో ముద్ర కూడా వేయించుకున్నారు. ఇందుకోసం రూ.కోట్ల ధనం దుర్వినియోగం చేశారు. నేటి ప్రభుత్వం ఆ పేర్లను, ఫొటోలను చెరిపేందుకు కూడా రూ.కోట్లు ఖర్చు చేస్తోంది. ఈ సంగతి కాస్త అటుంచితే, నాటి టిడిపి ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ స్వల్ప సమయంలో వెబ్‌ల్యాండ్ పూర్తిచేయాలని రెవెన్యూ అధికారులు, సిబ్బంది మెడపై కత్తిపెట్టింది. ఈ ఒత్తిడి నుంచి బయటపడేందుకు విఆర్‌ఒ స్థాయిలో రెవెన్యూ సహాయకులు లేదా గ్రామంలో బాగా తెలిసిన వ్యక్తులను పక్కన బెటటుకొని ఇష్టారాజ్యంగా, తప్పుల తడకగా నమోదు చేశారు. దీంతో, ఒకరి భూమి ఒకరికి, సెంటు భూమి లేనివారికి పదులు, వందల ఎకరాలు ఉన్నట్లు, తాతతండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన భూములు సెంటు భూమి లేనట్టు నమోదయ్యాయి. మారిన పరిస్థితులను బట్టి కనీసం బ్యాంకులో వ్యవసాయ రుణం పొందాలన్నా పూర్వకాలంలో ప్రభుత్వం జారీ చేసిన పట్టాదారు పాస్‌పుస్తకం కన్నా ఆన్‌లైన్‌లోవున్న 1బిలకే విలువ ఎక్కువైంది. దీంతో, ముఖ్యంగా రైతులు వ్యవసాయ రుణాలు పొందలేని పరిస్థితి. భూ క్రయ, విక్రయాలకు తీవ్రమైన ఆటంకం ఏర్పడింది. ఏకంగా రిజిస్ట్రేషన్లే నిలిచిపోయే పరిస్థితి. వాటిని సరిచేయాలంటే తిరిగి విఆర్‌ఒ మొదలుకుని ఆర్‌ఐ, తహశీల్దార్ సంతకాలతో కూడిన అప్రూవల్ చేయాలి. పొరపాటు, తప్పులు సహజం. ఈ మాటకొస్తే ప్రతి తప్పును లేదా పొరపాట్లను సరిచేసుకోవడానికి కూడా అవకాశం ఉంటుంది. ఇందుకు అనుగుణంగా వెబ్‌ల్యాండ్‌లో దొర్లిన తప్పులను సరిచేసే అవకాశం, బాధ్యత కూడా ప్రభుత్వం కల్పించింది. కానీ, ఇక్కడ తప్పులు, పొరపాట్లు చేసిన విఆర్‌ఒ లేదా ఇతర సిబ్బంది, అధికారులే తిరిగి వాటిని మరింత జఠిలం చేసి మరీ భూ యజమానుల్ని ముప్పు తిప్పలు పెడుతున్నారని జనంలో చర్చ ఉంది. మ్యుటేషన్ పెట్టాలంటే డబ్బు, వాటిని అప్రూవల్ చేయాలంటే డబ్బులు, మధ్యలో ఆఫ్లైన్ ఆన్‌లైన్‌లో కదలాలంటే డబ్బు ఇవ్వాల్సిందే. ఇలా రోజులు, నెలలు, ఏళ్లు గడిచినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో జనం డబ్బులు ఇవ్వడానికి కూడా అలవాటు పడిపోవాల్సిన దుస్థితి దాపురించిందని పబ్లిక్ టాక్ వినిపిస్తోంది. కావస్తున్నా మంత్రి మాత్రం మౌనం వీడలేదు. ఈ నేపథ్యంలో మౌనం అర్థ అంగీకారం అన్న సామెతను సాలూరు సహా మన్యం జిల్లాల్లో ఎక్కువ మంది గుర్తు చేస్తున్నారు. ఇంతకీ మంత్రి ఎందుకు నోరు మొదపడం లేదన్నది జిల్లావాసుల

# టెన్త్‌లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలి : కలెక్టర్



**తెలుగు గళం న్యూస్ పార్వతీపురం** జిల్లాలోని పదో తరగతి చదువుతున్న విద్యార్థులంతా శత శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పదో తరగతి ఫలితాల్లో గత మూడేళ్లుగా రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారని, అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మై స్కూల్ %-% మై ప్రైడ్ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి ఫలితాలు శతశాతం సాధించడమే లక్ష్యం కావాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. జిల్లాలో అమలు చేస్తున్న ముస్తాబు కార్యక్రమంతో విద్యార్థుల ఆరోగ్యంలో ఘననీయమైన మార్పు వచ్చిందని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదని స్పష్టం చేశారు. విద్యార్థులకు చదువుపైనే కాకుండా ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కోసం పాఠశాలల్లో 'ఆనందలహరి' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామన్నారు. పాఠశాల కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికలను అందరూ తప్పక వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆట, పాటల్లో కూడా ఉండాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ వైశాలి, డిఇఒ బి.రాజ్ కుమార్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చాలి : కలెక్టర్

# పుష్కరాలకు ముందే పనులు పూర్తి చేయాలి




**తెలుగు గళం న్యూస్** రాజమహేంద్రవరం రూరల్‌గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను ముందే పూర్తి చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పుష్కరాలపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన ఎంఎల్‌ఎలు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో శనివారం విస్తత సమావేశం నిర్వహించారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఉభయ గోదావరి జల్లాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసేలా పుష్కరాలకు భారీ స్థాయిలో సన్నద్ధమవుతున్నట్టు తెలిపారు. శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని, ఇప్పటికే అన్ని శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంచనాలతో ముందుకొచ్చారని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేస్తామని మంత్రి తెలిపారు. భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా, మౌలిక సదుపాయాల బలోపేతంపై దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు. ప్రతిష్టాత్మక అఖండ గోదావరి ప్రాజెక్టును పుష్కరాల నాటికి పూర్తి చేసి, యాత్రికులకు పర్యాటక అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజా ప్రతినిధుల నుంచి సంబంధిత ప్రాంతాల పనుల వివరాలు సేకరించి, అన్ని ప్రతిపాదనల్లో చేర్చాలని మంత్రి సూచించారు. నిడదవోలు రైల్వే స్టేషన్ అభివృద్ధి చెయ్యాలని, స్పెషల్ ట్రైన్స్ ఆగేలా చూడాలని రైల్వే అధికారులకు సూచించారు. ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ పుష్కరాల నేపథ్యంలో శాఖలవారీగా ప్రతి అంశంపై కూలంకషంగా చర్చించినట్టు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఎంఎల్‌ఎలు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆదిరెడ్డి శ్రీనివాస్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణ, ఎంఎల్‌సిలు సోము వీర్రాజు, పేరాబత్తుల రాజశేఖరం, జెసి వై.మేఘా స్వరూప్, డిఆర్‌ఒ టి.సీతారామ్మూర్తి అధికారులు పాల్గొన్నారు.

# పోలీసుల 'అభ్యుదయం సైకిల్ యాత్ర'



**తెలుగు గళం పాచిపెంట** గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా విశాఖపట్నం రేంజ్ పరిధిలో ప్రారంభించిన 'అభ్యుదయం సైకిల్ యాత్ర' శుక్రవారం విజయనగరం జిల్లా రామభద్రపురం మండలంలో విశేష స్పందనతో కొనసాగింది. తొలుత రామభద్రపురం జంక్షన్‌లో గంజాయి, మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అక్కడ నుంచి అభ్యుదయం సైకిల్ ర్యాలీ కోలాటాలు, వాయిద్యాలు, డిజెల నడుమ జన సందోహంతో కలిసి మార్గ మధ్యలో కరపత్రాలు పంచుతూ, ప్లకార్డులు చూపిస్తూ డ్రగ్స్‌పై నినాదాలు చేసస్తూ విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కలిపిసస్తూ మన్యం జిల్లాలోకి ప్రవేశించింది. ఈ మేరకు మండలంలోని పాంచాలికి సైకిల్ ర్యాలీ చేరుకోగా ఎఎస్‌పి ఎం.వెంకటేశ్వరరావు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం పాంచాలిలో ర్యాలీగా కోలాటాలు, వాయిద్యాలు, డిజె, తప్పెటగుళ్లతో మార్గ మధ్యలో కరపత్రాలు పంచుతూ, ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ, మత్తు పదార్థాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎఎస్‌పి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చే ప్రక్రియలో అనేక అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే యువత భవిష్యత్తును కాపాడేందుకు విద్యాసంస్థలను మత్తురహిత ప్రాంతాలుగా మార్చడం అవసరం అన్నారు. గంజాయి అమ్మినా, కలిగివున్నా, తరలించినా నేరమేనని తెలిపారు. గంజాయి ఇతర అసాంఘిక కార్యక్రమాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1972కు, 100/112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. అనతరం డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదాలు చేశారు. అనంతరం ఎస్ఐ వెంకట సురేష్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గురువన్నాయుడు పేట మీదుగా పాచిపెంట గ్రామానికి చేరుకున్నారు. విద్యార్థులు, యువత ర్యాలీతో పాటు నడుస్తూ మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సాలూరు రూరల్, పట్టణ, కొఠియా సిఐలు రామకృష్ణ, అప్పలనాయుడు, క్రాంతి కుమార్, మక్కువ ఎస్సై వెంకట రమణ, ఈగల్ సిబ్బంది, ఎఎంసి ఛైర్మన్ ఎం.సూర్యనారాయణ, పాంచాలి సర్పంచ్ జి.యుగంధర్, గురువు నాయుడుపేట పిహెచ్‌సి వైద్యాధికారి, ప్రజానాయకులు, యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి



**తెలుగు గళం గజపతినగరం** ప్రజాసమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సామాజిక పింఛన్లు, ఇళ్లు, రుణాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ వచ్చిన వినతులను పరిశీలించి, వాటిని పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రతి వారం మండల పార్టీ అధ్యక్షులు ఒకరోజు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటూ వారి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ ప్రత్యేకంగా నిర్వహిస్తామని, వారి దృష్టిలో ఉన్న సమస్యలు పరిష్కారం కాకపోతే తన దృష్టికి తీసుకుని వస్తారని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం మంత్రి చేతుల మీదగా ఐదు మండలాలకు చెందిన 13 మందికి సిఎం సహాయ నిధి కింద రూ.14,07,297 చెక్కులను లబ్ధిదారులకు స్థానిక నేతలు ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ పివివి గోపాల రాజు, మండల పార్టీ అధ్యక్షులు గంట్యాడ శ్రీదేవి, పిఎసిఎస్ అధ్యక్షులు లెంక బంగారునాయుడు, మాజీ జెడ్‌పిటిసి మక్కువ శ్రీధర్, వివి ప్రదీప్‌కుమార్, పలువురు సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

SAI BALAJI DIGITALS PVT LTD

# ఉద్యోగ కల్పన 20 శాతం పతనం

## ♦ సంఘటిత రంగంలో అమాంతం క్షీణత
## ♦ గ్లోబల్ జాబ్ సైట్ ఇండీడ్ రిపోర్ట్‌లో వెల్లడి



**తెలుగు గళం న్యూస్ న్యూఢిల్లీ** దేశంలో ఉద్యోగ కల్పన అమాంతం మందగించింది. ఏడాదికేడాదితో పోల్చితే ఈ 2025 అక్టోబర్‌లో సంఘటిత రంగం (ఫార్మల్ జాబ్) కల్పనలో 20 శాతం పతనం చోటు చేసుకుంది. ఇంతక్రితం నెల సెప్టెంబర్ నియామకాలతోనూ పోల్చినా 5.4 శాతం తగ్గుదల నమోదయ్యిందని గ్లోబల్ జాబ్ సైట్ 'ఇండీడ్' ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. దీంతో ఉద్యోగ కల్పనలో వరుసగా రెండవ నెల క్షీణత చోటు చేసుకున్నట్లయ్యింది. ఇండీడ్ ప్లాట్‌ఫామ్‌లో ఉన్న ఉద్యోగ ప్రకటనల డేటా ఆధారంగా ఈ నివేదిక రూపొందించబడింది. ఇది భారతదేశంలోని ఫార్మల్ ఎకానమీలో రియల్ టైమ్ నియామక కార్యకలాపాలను ట్రాక్ చేస్తుంది.

ఇండీడ్ రిపోర్ట్ ప్రకారం.. గత మూడు నెలల్లో దాదాపు మూడు వంతుల రంగాలలో ఉద్యోగ ప్రకటనలు తగ్గాయి. దీనికి ప్రధాన కారణం బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో పోస్టింగ్‌లు 25.6 శాతం తగ్గాయి. లీగల్ 22.4 శాతం, రిటైల్ 16.7 శాతం, లోడింగ్. స్టాకింగ్ 15 శాతం చొప్పున ఉద్యోగాల కల్పన తగ్గింది.

మందగిస్తున్న ఉద్యోగ మార్కెట్లో కొన్ని రంగాలలో కొంత పురోగతి కనిపిస్తోందని నివేదిక వెల్లడించింది. గత మూడు నెలల్లో క్లీనింగ్, శానిటేషన్ ఉద్యోగ ప్రకటనలు దాదాపు 20 శాతం పెరిగాయి. కమ్యూనిటీ, సోషల్ సర్వీస్ (17.4 శాతం), డెంటల్ (13.1 శాతం), నర్సింగ్ (11.2 శాతం), ఫుడ్ ప్రిపరేషన్, సర్వీస్ (10.3 శాతం), హ్యూమన్ రిసోర్సెస్ (2.3 శాతం)లలో కూడా పెరుగుదల నమోదయ్యింది. అక్టోబర్‌లో 9.1 శాతం ఉద్యోగ ప్రకటనలలో వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఆయా సంస్థలు అవకాశాలను కల్పించాయని ఇన్‌డీడ్ పేర్కొంది. ఇది గత సంవత్సరం ఇదే నెల కంటే 7.6 శాతం ఎక్కువ. వర్క్ ఫ్రమ్ హోమ్ విధివిధానాలకు సంబంధించి యజమానుల వైఖరిలో మార్పులను రిమోట్ పని విధానాలలో మార్పులను ప్రతిబింబిస్తుందని ఇన్‌డీడ్ తెలిపింది.

మందగిస్తున్న ఉద్యోగ మార్కెట్లో కొన్ని రంగాలలో కొంత పురోగతి కనిపిస్తోందని నివేదిక వెల్లడించింది. గత మూడు నెలల్లో క్లీనింగ్, శానిటేషన్ ఉద్యోగ ప్రకటనలు దాదాపు 20 శాతం పెరిగాయి. కమ్యూనిటీ, సోషల్ సర్వీస్ (17.4 శాతం), డెంటల్ (13.1 శాతం), నర్సింగ్ (11.2 శాతం), ఫుడ్ ప్రిపరేషన్, సర్వీస్ (10.3 శాతం), హ్యూమన్ రిసోర్సెస్ (2.3 శాతం)లలో కూడా పెరుగుదల నమోదయ్యింది. అక్టోబర్‌లో 9.1 శాతం ఉద్యోగ ప్రకటనలలో వర్క్ ఫ్రమ్ హోమ్‌కు ఆయా సంస్థలు అవకాశాలను కల్పించాయని ఇన్‌డీడ్ పేర్కొంది. ఇది గత సంవత్సరం ఇదే నెల కంటే 7.6 శాతం ఎక్కువ. వర్క్ ఫ్రమ్ హోమ్ విధివిధానాలకు సంబంధించి యజమానుల వైఖరిలో మార్పులను రిమోట్ పని విధానాలలో మార్పులను ప్రతిబింబిస్తుందని ఇన్‌డీడ్ తెలిపింది.

# తనిష్క్, జోయాలుక్కాస్ సహా ఏ జువెల్లరీల్లో గోల్డ్ రేటు ఇప్పుడు గ్రాముకు ఎంతంటే?




**తెలుగు గళం న్యూస్ న్యూఢిల్లీ** బంగారం కొనాలనుకునే వారికి మళ్లీ షాక్ తగులుతోంది. వరుసగా మళ్లీ విపరీతంగా పెరుగుతూ ఆల్ టైమ్ గరిష్ట స్థాయిల దిశగా పరుగులు పెడుతోంది. ఇంటర్నేషనల్ మార్కెట్లో విపరీతంగా పెరగ్గా.. దానికి తగ్గట్లుగానే ఇక్కడ కూడా దూసుకెళ్తున్నాయి. ప్రస్తుతం దేశంలోని ఏ జువెల్లరీల్లో బంగారం ధర గ్రాముకు ఎంతుందో చూద్దాం. అంతర్జాతీయంగా అనిశ్చితి తగ్గింది.. అమెరికా- చైనా మధ్య వాణిజ్య యుద్ధ ప్రభావం తగ్గింది.. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కూడా తగ్గుముఖం పట్టేలా ఉంది.. ఇక బంగారం ధరలు తగ్గుతాయని అంతా సంతోషించేలోపే మధ్యలోకి యూఎస్ ఫెడ్ వచ్చేసింది. దెబ్బకు బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి.. రికార్డు గరిష్టాలవైపునకు దూసుకెళ్తున్నాయి. ఇటీవల తగ్గిన గోల్డ్ రేట్లు.. వరుస సెషన్లలో పెరుగుతూ పోతూనే ఉన్నాయి. డిసెంబర్ 9-10 తేదీల్లో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ సమావేశమై.. వడ్డీ రేట్లను ప్రకటించనుంది. ఆ మధ్య వడ్డీ రేట్లను తగ్గించి.. తర్వాత స్థిరంగా ఉంచగా.. ఇప్పుడు మరోసారి 25 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను తగ్గించనున్నట్లు తెలుస్తోంది. దీనిపై స్వయంగా ఫెడ్ ప్రెసిడెంట్ విలియమ్స్ ఇటీవల సంకేతాలు ఇచ్చారు. దీంతో బంగారం ధర పెరుగుతూనే ఉంది. ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గిస్తే.. యూఎస్ డాలర్, బాండ్ ఈల్డ్స్ ఆకర్షణ కోల్పోయి.. బంగారంవైపు పెట్టుబడులు పెరుగుతుంటాయి. దీంతో రేట్లు కూడా పెరుగుతాయని చెప్పొచ్చు. ఈ ఒక్క కారణంతోనే మళ్లీ బంగారం ధర దేశీయంగా, అంతర్జాతీయంగా విపరీతంగా పెరుగుతూ పోతుంది. అంతర్జాతీయ మార్కెట్లో చూస్తే స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు కిందటి రోజుతో పోలిస్తే దాదాపు 60 డాలర్లకుపైగా పెరగడంతో ప్రస్తుతం 4,219 డాలర్ల వద్ద ట్రేడవతోంది. సిల్వర్ రేటు 56.45 డాలర్ల వద్ద ఆల్ టైమ్ గరిష్టాన్ని నమోదు చేసింది. దీనికి అనుగుణంగానే దేశీయంగా కూడా రేట్లు పెరిగాయి. హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల పసిడి ధర గ్రాముకు రూ. 125 పెరగడంతో లలితా జువెల్లరీలో ప్రస్తుతం గ్రాము గోల్డ్ రేటు రూ. 11,900 గా ఉంది. ఇదే టాటా ప్రొడక్ట్ తనిష్క్‌లో చూస్తే ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ. 11,940 పలుకుతోంది. కిందటి రోజు ఇది రూ. 11,815 గా ఉండేది. ఇదే సమయంలో జోయాలుక్కాస్, ఖజానా, మలబార్ గోల్డ్ డైమండ్స్, కళ్యాణ్ జువెల్లర్స్‌లో బంగారం ధర గ్రాముకు రూ. 11,900 గానే ఉంది. అయితే.. ఇక్కడ ధరలు ఇలా ఉన్నప్పటికీ.. బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే సమయంలో అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. ఇక్కడ మేకింగ్ ఛార్జీలు.. ఆభరణాన్ని బట్టి.. డిజైన్‌ను బట్టి మారుతుంటుంది. ఇంకా మొత్తం బిల్లుపై జీఎస్టీ 3 శాతం ఉంటుంది. మేకింగ్ ఛార్జీలపై 5 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. అందుకే కొనుగోలు చేసే సమయంలో వీటన్నింటినీ సరిచూసుకోవాలి. హాల్ మార్క్ చేసిన బంగారు ఆభరణాలనే కొనుగోలు చేయాలి. అప్పుడే నాణ్యత తెలుస్తుంది.

# నథింగ్ నుంచి ఫోన్3ఎ లైట్ విడుదల

**తెలుగు గళం న్యూస్ న్యూఢిల్లీ** స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తుల బ్రాండ్ నథింగ్ కొత్తగా ఫోన్3ఎ లైట్‌ను విడుదల చేసింది. ఇందులో బ్లూ వేరియంట్ కూడా ఉందని వెల్లడించింది. ఆఫర్‌లతో కలిపి ఈ ఫోన్ ప్రారంభ ధరను రూ.19,999గా నిర్ణయించింది. 6.77 అంగుళాల ఫ్లెక్సిబుల్ అమోలెడ్ డిస్‌ప్లే కలిగిన ఈ ఫోన్‌ను 5000 ఎంఎహెచ్ బ్యాటరీతో రూపొందించింది. ఇందులో 50 ఎంపి మెయిన్ సామ్‌సంగ్ సెన్సార్ కెమెరా సహా


8 ఎంపి, 2ఎంపి కెమెరాలను, సెల్ఫీ కోసం 16 ఎంపి కెమెరాలను పొందుపర్చింది.

# ఛత్తీస్‌గఢ్ గ్రామీణ బ్యాంక్‌తో మారుతి సుజుకి ఒప్పందం

**తెలుగు గళం న్యూస్ న్యూఢిల్లీ** దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి తాజాగా ఛత్తీస్‌గఢ్ గ్రామీణ్ బ్యాంక్‌తో ఒక అవగాహనా ఒప్పందం (ఎంఒయు) కుదుర్చుకున్నట్లు తెలిపింది. దీని ద్వారా ఛత్తీస్‌గఢ్‌లో రిటైల్ కార్ ఫైనాన్సింగ్ నెట్‌వర్క్‌ను విస్తరించనున్నట్లు పేర్కొంది. ఈ భాగస్వామ్యం ద్వారా కొత్త కార్లు, వాణిజ్య వాహనాల కోసం వినియోగదారులకు ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించడం ద్వారా మారుతి సుజుకి వాహనాలను కొనుగోలు చేయడం మరింత సులభతరం చేయాలన్నది తమ ఒప్పంద లక్ష్యమని పేర్కొంది.




# డిసెంబర్ 31 తర్వాత డీఏ పెంపు ఉండదా?

## ఉద్యోగుల్లో టెన్షన్ టెన్షన్.




**తెలుగు గళం న్యూస్ న్యూఢిల్లీ** ఈ ఏడాది చివరితో 7వ వేతన సంఘం గడువు ముగుస్తుందన్న సంగతి తెలిసిందే. 8వ వేతన కమిషన్‌ను కేంద్రం ఏర్పాటు చేసినా.. సిఫార్సులు అమల్లోకి వచ్చే సరికి మరో రెండేళ్లు పట్టొచ్చని తెలుస్తోంది. దీంతో అప్పటివరకు డీఏ పెంపు ఉండదా అని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. దీని గురించి నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు , పెన్షనర్లకు.. ఏటా కేంద్రం కరవు భత్యం (%ణూ%), డియర్‌నెస్ రిలీఫ్ (%ణ=%) ప్రకటిస్తుందన్న సంగతి తెలిసిందే. ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ ఏటా రెండు సార్లు సవరించాల్సి ఉంటుంది. దీని కోసం వేతన సంఘం సిఫార్సుల్ని ప్రాతిపదికలోకి తీసుకుంటారు. పెరుగుతున్న ధరలకు పరిహారంగా.. ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ, డీఆర్ ఎక్కువగా పెంచుకుంటూ పోతుంటుంది. సాధారణంగా ఏటా జనవరి, జులైల్లో వీటిని అమలు చేయాల్సి ఉంటుంది. కానీ.. సాధారణంగా కాస్త ఆలస్యంగా మార్చిలో హోలీ సమయంలో ఒకసారి, తర్వాత దీపావళి సందర్భంగా అక్టోబర్/నవంబరులో వీటిని పెంచుతుంటుంది. ఎప్పుడు పెంచినా కూడా అమలు చేసేది మాత్రం జనవరి 1, జులై 1 నుంచే అమల్లోకి వస్తుంటాయి. ప్రస్తుతం డీఏ 58 శాతంగా ఉంది. దీంతో మళ్లీ పెంపు కోసం వీరు ఎదురుచూస్తున్నారు.

అయితే ఇక్కడే ఉద్యోగుల్లో గందరగోళం తలెత్తుతోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న 7వ వేతన సంఘం.. గడువు ఈ డిసెంబర్ 31తో ముగుస్తుంది. తర్వాత 8వ వేతన సంఘం అమల్లోకి రావాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే ఇది ఆలస్యమైనట్లు తెలుస్తోంది. ఈ ఏడాది జనవరిలో వేతన కమిషన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా.. విధివిధానాల ఆమోదానికి దాదాపు 10 నెలలు పట్టింది. ఇప్పటినుంచి సిఫార్సులు చేయడం ప్రారంభించినా దాదాపు 18 నెలల వరకు సమయం పట్టనుంది. తర్వాత దీనికి కేంద్రం ఆమోదం లభించాల్సి ఉంటుంది. ఎలాగోలా ఇది అమలయ్యేందుకు దాదాపు 2 సంవత్సరాలు పట్టొచ్చని అంతా భావిస్తున్నారు. ఇక్కడే.. అసలు 8వ వేతన సంఘం వచ్చే వరకు.. 7వ వేతన సంఘం కింద డీఏ, డీఆర్ పెరుగుతాయా లేదా అనే ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1 నుంచి ప్రారంభం కానుండగా.. ఇక్కడ కేంద్రం వచ్చే ఏడాది తొలి సైకిల్‌లో డీఏ పెంపు గురించి ఏమైనా ప్రకటన చేస్తుందా లేదా అని ఎదురుచూస్తున్నారు. 7వ వేతన సంఘం గడువు ముగిశాక కూడా ఆ సిఫార్సులు అమల్లోకి వస్తాయా రావా అని తెలియక 1.20 కోట్ల మంది ఉద్యోగులు, పెన్షనర్లు సతమతమవుతున్నారు. కొత్త లేబర్ కోడ్స్ అమల్లోకి వచ్చాక ఏమైనా మారుతుందా.. ఇందులో తేడా ఉంటుందా అని చూస్తున్నారు. అయితే నిపుణులు ఏం చెబుతున్నారంటే.. కొత్త వేతన సంఘం అమల్లోకి వచ్చే వరకు పాత వేతన సంఘం సిఫార్సులు అమల్లోనే ఉంటాయి. కాబట్టి.. దీని గురించి అంత కంగారు పడాల్సిన పని లేదని చెబుతున్నారు. ఇంకా డీఏ 50 శాతం దాటింది కాబట్టి.. 8వ వేతన సంఘం అమల్లోకి వస్తే ఇది బేసిక్ పేలో విలీనమై డీఏ మళ్లీ సున్నా నుంచి స్టార్ట్ అవుతుందని చెబుతున్నారు.

# ట్రంప్ టారిఫ్‌ల ఎఫెక్ట్ లేదు..

## 6 త్రైమాసికాల గరిష్ఠానికి భారత జీడీపీ..

## క్యూ2లో 8.2 శాతం

**తెలుగు గళం న్యూస్ న్యూఢిల్లీ** రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు ఆపాలంటూ భారత్‌పై అమెరికా భారీగా ఆంక్షలు విధించింది. భారత్ నుంచి అగ్రరాజ్యానికి ఎగుమతి అయ్యే చాలా రకాల వస్తువులపై 50 శాతం టారిఫ్స్ విధించింది. కొన్నింటిపై అదనంగా 25 శాతం సుంకాలు వేశారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలోనే అమెరికా సుంకాలు అమలులోకి వచ్చాయి. దీంతో భారత జీడీపీ వృద్ధిపై అమెరికా సుంకాల ప్రభావం ఉంటుందని అంతా భావించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం ఓ సందర్భంలో భారత్ ఒక డెడ్ ఎకానమీ అంటూ వ్యాఖ్యానించారు. అయితే, భారత్ తానేంటో చేసి చూపించింది. డెడ్ ఎకానమీ అన్న వారికి గట్టి సమాధానం ఇచ్చింది. రెండో త్రైమాసికంలో అదరగొట్టింది. ప్రపంచంలోని వేగంగా అభివృద్ధి చెందుతోన్న ప్రధాన ఎకానమీల్లో ఒకటని మరోసారి నిరూపించింది. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ సుంకాలు ఏ మాత్రం ప్రభావం చూపించలేకపోయాయి.




భారత ఆర్థిక వ్యవస్థ అంచనాలకు మించి రాణించింది. ప్రస్తుత సంవత్సరం రెండో త్రైమాసికం (జూలై- సెప్టెంబర్)లో 8.2 శాతం మేర జీడీపీ నమోదైంది. గత ఆరు త్రైమాసికాల గరిష్ఠాన్ని తాకింది. గత ఏడాది ఇదే రెండో త్రైమాసికంలో భారత జీడీపీ 5.6 శాతం మాత్రమే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 7.8 శాతంగా నమోదైంది. రెండో త్రైమాసికంలోనే అమెరికా సుంకాలు అమలులోకి వచ్చాయి. అలాగే ప్రైవేట్ మూలధన వ్యయం అంతంత మాత్రంగానే ఉంది. అయినప్పటికీ గ్రామీణ స్థాయిలో వినయోగం పెరగడం, ప్రభుత్వ వ్యయంలో పెరుగుదల వంటి అంశాలు జీడీపీ వృద్ధిలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. ట్రంప్ సుంకాలతో అమెరికాకు ఎగుమతులు తగ్గాయి. ఈ ప్రభావాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం దేశీయ వినియోగాన్ని పెంచేందుకు కీలక అడుగు వేసింది. వస్తు సేవల పన్ను (%+ూ%) హేతుబద్ధీకరణ చేపట్టింది. పండగ సీజన్ ముందు సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ రేట్లను భారీగా తగ్గించి అమలులోకి తెచ్చింది. సాధారణంగా పండగ సీజన్‌లో కొనుగోళ్లు ఎక్కువగానే ఉంటాయి. ఈసారి జీఎస్టీ రేట్లు తగ్గడంతో లక్షల కోట్ల మేర బిజినెస్ జరిగింది. దేశీయంగా వినియోగం పెరిగి వృద్ధికి ఊతమిచ్చినట్లయిందని ఆర్థిక వేత్తలు అంచనా వేస్తున్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రభావం పూర్తిగా కనిపించక ముందే మెరుగైన జీడీపీ గణాంకాలు నమోదు కావడం అనేది గొప్ప విషయం. జీడీపీలో 14 శాతం వాటా ఉన్న తయారీ రంగం 9.1 శాతం వృద్ధి నమోదు చేయడం గమనార్హం. గత ఏడాది ఇదే సమయంలో కేవలం 2.2 శాతానికే పరిమితమైంది.

# ధనుష్ మూవీ..
## తెలుగు విషయంలో ఎందుకలా చేశారో?



**తెలుగు గళం న్యూస్** కోలీవుడ్ స్టార్ నటుడు, టాలెంటెడ్ హీరో ధనుష్.. వరుస సినిమాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అటు హీరోగా.. ఇటు డైరెక్టర్ గా బిజీగా గడుపుతున్నారు. రీసెంట్ గా తేరే ఇష్క్ మే మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ప్రముఖ దర్శకుడు ఆనంద్ రాయ్ దర్శకత్వం వహించారు. మరోసారి ధనుష్ తో ఆయన వర్క్ చేశారు. సినిమాలో ధనుష్ సరసన కృతి సనన్ హీరోయిన్ గా నటించగా.. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందించారు. ప్రముఖ సినీ నిర్మాణ సంస్థ టీ సిరీస్ బ్యానర్ పై భూషణ్ కుమార్, కిషన్ కుమార్, ఆనంద్ ఎల్ రాయ్, హిమాన్షు శర్మ నిర్మించారు. నవంబర్ 28వ తేదీన హిందీ, తమిళం భాషల్లో గ్రాండ్ గా వరల్డ్ వైడ్ గా విడుదల చేశారు. అయితే రొమాంటిక్ డ్రామాగా రూపొందిన తేరే ఇష్క్ మే సినిమా.. బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ ను అందుకుందనే చెప్పాలి. హిందీలో మొదటి రోజు రూ.16.06 కోట్లు రాబట్టిన ఆ మూవీ.. తమిళంలో దాదాపు రూ.70 లక్షలు రాబట్టింది. ఇండియా మొత్తంగా దాదాపు రూ.18 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది. దీంతో తేరే ఇష్క్ మే మూవీ.. సాలిడ్ ఓపెనింగ్స్ ను రాబట్టిందనే చెప్పాలి. ముఖ్యంగా అనేక నగరాల్లో మంచి ఆక్యుపెన్సీ నమోదైంది. హైదరాబాద్ లో కూడా అదిరిపోయే రీతిలో కలెక్షన్స్ లెక్కలు కనిపించాయి. అయితే ఇప్పుడు తెలుగు డబ్బింగ్ వెర్షన్ రిలీజ్ చేసి ఉంటే ఇంకా మంచి వసూళ్లు వచ్చేవని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. నిజానికి తేరే ఇష్క్ మే.. తెలుగులోనూ రిలీజ్ చేస్తామని మేకర్స్ ప్రకటించారు. అమర కావ్యం అనే టైటిల్ ను కూడా అనౌన్స్ చేశారు. కానీ ఏం జరిగిందో తెలియదు. థియేటర్స్ లో విడుదల చేయలేదు. అయితే హిందీ రొమాంటిక్ జోనర్ మూవీస్ ను హైదరాబాద్ మూవీ లవర్స్.. ఎంతో ఇంట్రెస్ట్ గా థియేటర్స్ లో చూస్తారు. ఇది ఎప్పటి నుంచి జరుగుతున్న విషయమే. అది తెలిసినా కూడా మేకర్స్.. వచ్చి ఎలాంటి ప్రమోషన్స్ చేయలేదు. అలా జరిగి ఉంటే ఇంకా వసూళు పెరిగేవి. ఇప్పటికైనా మించిపోయింది లేదని చెప్పాలి. హైదరాబాద్ వచ్చి పోస్ట్ ప్రమోషన్స్ నిర్వహిస్తే కచ్చితంగా లాభం ఉంటుంది. మరి తేరే ఇష్క్ మే మేకర్స్.. తెలుగు వెర్షన్ లో ఎందుకు ముందు అలా చేశారో.. ఇప్పుడు ఏం చేయనున్నారో వారికే తెలియాలి.

# ఓటీటీలోకి రానున్న మలయాళ బ్లాక్ బస్టర్ థ్రిల్లర్



**తెలుగు గళం న్యూస్** మలయాళ స్టార్ మోహన్ లాల్ కొడుకు ప్రణవ్ మోహన్ లాల్ హీరోగా నటించిన హార్రర్ థ్రిల్లర్ మూవీ డైస్ ఐరే. అక్టోబర్ 31న మలయాళంలో రిలీజైన ఈ సినిమా ఆ తర్వాత వారానికి తెలుగులో కూడా రిలీజై బాక్సాఫీస్ వద్ద మంచి హిట్ గా నిలిచింది. కేవలం 6 రోజుల్లోనే రూ.50 కోట్లు కలెక్ట్ చేసిన డైస్ ఐరే బాక్సాఫీస్ రేసును ముగించుకుని ఓటీటీలోకి వస్తోంది. భ్రమ యుగం, భూతకాలం లాంటి హిట్ మంచి మంచి సినిమాలు తీసిన రాహుల్ సదాశివన్ డైస్ ఐరే మూవీకి దర్శకత్వం వహించగా నైట్ షిఫ్ట్ స్టూడియోస్, వైనాట్ స్టూడియోస్ బ్యానర్లపై చక్రవర్తి రామచంద్ర, ఎస్ శశికాంత్ ఈ హార్రర్ థ్రిల్లర్ ను నిర్మించారు. ఈ మూవీని తెలుగులో శ్రీ స్రవంతి మూవీస్ రిలీజ్ చేయగా, ఇక్కడ కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. డిసెంబర్ 5న ఓటీటీలోకి డైస్ ఐరే అయితే డైస్ ఐరే డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్‌స్టార్ సొంతం చేసుకోగా, డిసెంబర్ 5 నుంచి ఈ మూవీ ఓటీటీలో స్ట్రీమింగ్ కానున్నట్టు అధికారిక ప్రకటన కూడా వచ్చింది. అయితే ఓటీటీలో మలయాల వెర్షన్ మాత్రమే రిలీజవుతుందా లేదా దాంతో పాటూ తెలుగు వెర్షన్ కూడా రిలీజవుతుందా అనే విషయంలో మాత్రం సదరు ఓటీటీ సంస్థ క్లారిటీ ఇవ్వలేదు. కాగా ఆడియన్స్ మాత్రం మలయాళ వెర్షన్ తో పాటూ తెలుగు వెర్షన్ ను కూడా ఒకే రోజు రిలీజ్ చేయాలని కోరుతున్నారు. కాగా ఈ సినిమాలో ప్రణవ్ మోహన్ లాల్ తో పాటూ సుస్మితా భట్, గిబిన్ గోపీనాథ్, జయ కురూప్, అరుణ్ అజికుమార్ కీలకపాత్రల్లో నటించగా, ఈ మూవీకి క్రిస్టో జేవియర్ సంగీతాన్ని అందించారు. మరి బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ ను అందుకున్న డైస్ ఐరే ఓటీటీలో ఎలాంటి రెస్పన్స్ ను అందుకుంటుందో చూడాలి.

# నిఖిల్ స్వయంభు..
## ఓవర్సీస్ లో నెవ్వర్ బిఫోర్ డీల్



**తెలుగు గళం న్యూస్** 'కార్తికేయ 2' నిఖిల్ సిద్దార్థ్ కెరీర్ ను ఎలా మార్చేసిందో అందరికీ తెలిసిందే. అప్పటి వరకు ఒక మినిమమ్ గ్యారెంటీ హీరోగా ఉన్న నిఖిల్, ఆ సినిమాతో పాన్ ఇండియా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఇప్పుడు ఆ మార్కెట్ ను స్టాండర్డ్ గా మార్చుకునే పనిలో పడ్డాడు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న భారీ పీరియాడిక్ చిత్రం 'స్వయంభు'పై ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. తాజాగా జరిగిన ఒక బిజినెస్ డీల్ నిఖిల్ రేంజ్ ను గట్టిగానే హైలెట్ చేస్తోంది. సాధారణంగా టైర్ 2 హీరోల సినిమాలకు ఓవర్సీస్ లో ఒక లిమిటెడ్ మార్కెట్ ఉంటుంది. కానీ 'స్వయంభు' ఆ పరిధులు దాటేసింది. ఈ సినిమా ఓవర్సీస్ హక్కులు ఏకంగా రూ. 7 కోట్లకు అమ్ముడయ్యాయట. నిఖిల్ కెరీర్ లోనే ఇది ఆల్ టైమ్ హయ్యెస్ట్ రికార్డ్. ఒక టైర్ 2 హీరో సినిమాకు విడుదలకు ముందే ఈ స్థాయి ఆఫర్ రావడం అంటే మామూలు విషయం కాదు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ 'ఫార్స్ ఫిలిం' ఈ హక్కులను ఫ్యాన్సీ రేటుకు సొంతం చేసుకుంది. సాధారణంగా పెద్ద స్టార్ల సినిమాలను కొనుగోలు చేసే ఈ సంస్థ, నిఖిల్ సినిమాపై ఇంత భారీ మొత్తం వెచ్చించిందంటే.. కంటెంట్ మీద వారికి ఎంత నమ్మకం ఉందో అర్థం చేసుకోవచ్చు. పాన్ ఇండియా రేంజ్ లో ఈ సినిమా వర్కవుట్ అవుతుందని బయ్యర్లు గట్టిగా నమ్ముతున్నారు. ఈ భారీ డీల్ కు ప్రధాన కారణం ఇటీవల విడుదలైన మేకింగ్ వీడియోనే అని చెప్పాలి. 'రైజ్ ఆఫ్ స్వయంభు' పేరుతో వదిలిన ఆ వీడియోలో విజువల్స్, యుద్ధ సన్నివేశాలు, నిఖిల్ మేకోవర్ చూసి అందరూ ఆశ్చర్యపోయారు. ఇది రెగ్యులర్ బడ్జెట్ సినిమా కాదని, ఒక విజువల్ వండర్ అని క్లారిటీ రావడంతో బిజినెస్ వర్గాల్లో హీట్ పెరిగింది. నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా ఈ సినిమాను నిర్మించడం, టెక్నికల్ గా హై స్టాండర్డ్స్ మెయింటైన్ చేయడం సినిమాకు ప్లస్ అయ్యింది. రూ. 7 కోట్ల బిజినెస్ జరగడంతో, ఇప్పుడు సినిమాపై బాధ్యత మరింత పెరిగింది. ఓవర్సీస్ లో ఈ టార్గెట్ ను రీచ్ అవ్వాలంటే సినిమాకు హిట్ టాక్ రావడం చాలా ముఖ్యం. ఏదేమైనా 'స్వయంభు' బిజినెస్ లెక్కలతో నిఖిల్ తన సత్తా చాటాడు. 2026 ఫిబ్రవరి 13న విడుదల కానున్న ఈ చిత్రం, బాక్సాఫీస్ దగ్గర కూడా ఇదే జోరు చూపిస్తే నిఖిల్ స్టార్ డమ్ నెక్స్ట్ లెవెల్ కు వెళ్లడం ఖాయం. ఈ రికార్డు డీల్ తో సినిమాపై ఉన్న అంచనాలు డబుల్ అయ్యాయి. ఇక కలెక్షన్స్ ఏ రేంజ్ లో ఉంటాయో చూడాలి.

# స్మృతి, పలాష్ పెళ్లిపై క్లారిటీ ఇచ్చిన కొరియోగ్రాఫర్



**తెలుగు గళం న్యూస్** ఇండియన్ స్టార్ ఉమెన్ క్రికెటర్ స్మృతి మందన్నా, పలాష్ ముచ్చల్ పెళ్లి వాయిదా పడటం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. స్మృతి మందన్నా తండ్రి అనారోగ్యానికి గురవడంతో పెళ్లి వాయిదా పడినట్టు అఫీషియల్ గా అనౌన్స్ చేసినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ పెళ్లి వాయిదా పడటానికి రోజుకో కారణాన్ని చెప్పుకొస్తున్నారు. కొరియోగ్రాఫర్ తో కలిసి స్మృతిని మోసం చేశాడని.. ఈ నేపథ్యంలోనే పలాష్ ముచ్చల్ వ్యక్తిగత జీవితంపై కూడా ఎన్నో పుకార్లు వినిపిస్తున్నాయి. పలాష్ ఓ కొరియోగ్రాఫర్ తో కలిసి స్మృతిని మోసం చేశాడని అందుకే పెళ్లి వాయిదా పడిందని కూడా వార్తలొస్తున్నాయి. అయితే ఈ వార్తల్ని సృష్టించిన వారు సదరు కొరియోగ్రాఫర్ పేరుని కూడా ప్రస్తావించడంతో ఆమె ఈ విషయంలో స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఈ విషయంపై ఆ కొరియోగ్రాఫర్ సోషల్ మీడియా లో పోస్ట్ చేశారు. గత కొన్నాళ్లుగా తనపై ఎన్నో వార్తలొస్తున్నాయని, తన వల్ల ఇతరుల సంబంధాలు పాడయ్యాయని ఎన్నో రాస్తున్నారని, తన గురించి జరుగుతున్న ఊహాగానాలు, తన వల్ల వేరే వారి రిలేషన్ చెడిపోవడంలో ఏ మాత్రం నిజం లేదని, సంబంధం లేని విషయంలోకి తనను లాగి మరీ అవాస్తవాలు మాట్లాడటం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేకపోయినా ఆ వార్తలు మరింత ప్రచారం అవడం చూస్తుంటే కష్టంగా ఉందని ఆమె ఆరోపించారు. కొందరు రెడ్డిట్ లాంటి వాటి నుంచి వార్తలను ప్రచురిస్తున్నారని, అందులో ఎవరికి నచ్చింది వారు పోస్ట్ చేయొచ్చని, నిజం తెలుసుకోకుండా ఇష్టమొచ్చింది ప్రచారం చేస్తే పరువుకు నష్టం వాటిల్లుతుందని ఆమె తన పోస్టులో పేర్కొన్నారు.

# గన్ పట్టి గేమ్ మొదలుపెట్టిన దుల్కర్!4



**తెలుగు గళం న్యూస్** సినీ ఇండస్ట్రీలో గెలుపు ఓటములు సహజం. ఒక శుక్రవారం బ్లాక్ బస్టర్ కొట్టిన హీరో, మరో శుక్రవారం డిజాస్టర్ చూడొచ్చు. కానీ అసలైన స్టార్ లక్షణం ఎక్కడ బయటపడుతుందంటే.. పడినప్పుడు ఎంత వేగంగా లేచాడు అనే దగ్గరే. రీసెంట్ గా ఒక భారీ పరాజయాన్ని చూసిన మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, మన తెలుగు ప్రేక్షకులకు ఎంతో ఇష్టమైన నటుడు ఇప్పుడు అదే చేసి చూపించాడు. పెద్దగా గ్యాప్ తీసుకోకుండా, బాక్సాఫీస్ కు ఒక సాలిడ్ వార్నింగ్ ఇచ్చాడు. సాధారణంగా ఒక సినిమా మీద భారీ అంచనాలు పెట్టుకుని, అది తేడా కొడితే హీరోలు కాస్త గ్యాప్ తీసుకుంటారు. ఏ కథ ఎంచుకోవాలో తెలియక కన్ఫ్యూజన్ లో ఉంటారు. కానీ ఈ హీరో మాత్రం ఆ మూడ్ లో అస్సలు లేడు. ఆ ఫ్లాప్ తాలూకు జ్ఞాపకాలను చెరిపేసేలా, సడెన్ గా సోషల్ మీడియాలో ఒక పోస్టర్ వదిలి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఆ పోస్టర్ చూస్తుంటేనే అర్థమవుతోంది, ఈసారి లెక్క పక్కాగా ఉండబోతోందని. దుల్కర్ సల్మాన్ నటిస్తున్న లేటెస్ట్ సినిమా "ఐ యామ్ గేమ్" ఫస్ట్ లుక్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. ఇందులో దుల్కర్ లుక్ చూసి ఫ్యాన్స్ కు పూనకాలు వస్తున్నాయి. ఒక ఎర్రటి సోఫాలో, స్టైలిష్ సూట్ వేసుకుని, చేతిలో గన్ పట్టుకుని కూర్చున్న తీరు మాస్ గా ఉంది. చేతికి ఉన్న రక్తం మరకలు, చుట్టూ ఉన్న వాతావరణం చూస్తుంటే ఇదొక హై క్రైమ్ డ్రామా అని స్పష్టంగా తెలుస్తోంది. నిజానికి దుల్కర్ ఎంతో ఇష్టంగా తీసిన 'కాంత' సినిమా ఫలితం ఆయన్ను తీవ్రంగా నిరాశపరిచింది. 1950ల నాటి క్లాసిక్ డ్రామాగా వచ్చిన ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద నిలబడలేకపోయింది. క్లాస్ ప్రయత్నం బెడిసికొట్టడంతో, ఇప్పుడు దుల్కర్ గేర్ మార్చి ఫుల్ మాస్ మోడ్ లోకి వచ్చేశాడు. పాత గాయానికి మందు.. ఈ కొత్త గన్ అని చెప్పకనే చెప్పాడు. ఈ పోస్టర్ ను షేర్ చేస్తూ దుల్కర్ ఇచ్చిన చిన్న క్యాప్షన్ ఇప్పుడు ఫ్యాన్స్ లో జోష్ నింపుతోంది. సినిమా కథేంటి, డైరెక్టర్ ఎవరు అనే వివరాల కంటే.. దుల్కర్ చూపించిన ఆ ఆటిట్యూడ్ ఇప్పుడు వైరల్ అవుతోంది. సైలెంట్ గా ఉండటం తనవల్ల కాదని, గేమ్ ఆడటం ఇప్పుడే మొదలైందని ఈ పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చాడు. ఏదేమైనా దుల్కర్ సల్మాన్ అంటేనే వెర్సటైల్ యాక్టర్. 'కాంత' మిగిల్చిన చేదు అనుభవం నుంచి ఇంత త్వరగా బయటపడి, ఇలాంటి రగ్గడ్ లుక్ తో రావడం నిజంగా గ్రేట్. ఈ 'గేమ్' కచ్చితంగా దుల్కర్ కు ఒక సాలిడ్ కంబ్యాక్ ఇస్తుందని, బాక్సాఫీస్ దగ్గర మళ్ళీ ఆయన జెండా ఎగురుతుందని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు.

# మహానటి రీ రిలీజ్ ఛాన్స్ తీసుకోలేదే!



**తెలుగు గళం న్యూస్** రీ-రిలీజ్ ట్రెండ్ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. స్టార్ హీరోల బ్లాక్ బస్టర్లు..ఐకానిక్ చిత్రాలు రీ-రిలీజ్ లోనూ ప్రేక్షకుల్ని అలరిస్తున్నాయి. వాటికి నెటి జనరేష్ యువత నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇటీవలే నాగార్జున క్ట హిట్ %-%శివ%-% రీరిలీజ్ ఏ రేంజ్ లో సక్సెస్ అయిందో తెలిసిందే. హీరోల పుట్టిన రోజు వేడకలు.. ప్రత్యేకమైన రోజుల్ని రీ-రిలీజ్ లతో సెలబ్రేట్ చేసుకుంటున్నారు అభిమానులు. %-%మహానటి%-% సావిత్రి రీ-రిలీజ్ కు ఇదే పర్ఫెక్ట్ టైమ్. సావిత్రి 90వ జయంతి వేడుకలు డిసెంబర్ 1 నుంచి 6 వరకూ సావిత్రి మోహత్సవ్ పేరిట జరుగుతున్న సంగతి తెలిసిందే. రవీంద్ర భారతిలో సంగమం పౌండేషన్ తో కలిసి నిర్వహిస్తున్నట్లు సావిత్రి కుమార్తె విజయ చాముండేశ్వరి తె లిపారు. దీనిలో భాగంగా సావిత్ర నటించిన సినిమాల ప్రదర్శన ఉంటుందన్నారు. ఔత్సాహికుల కోసం పాటల పోటీలు కూడా నిర్వహిస్తున్నారు. అలాగే మహానటి చిత్రాన్ని తెరకెక్కించిన నాగ్ అశ్విన్, నిర్మాతలు ప్రియాంక దత్, స్వప్నా దత్ లను , సావిత్రి పుస్తక రచయిత సంజయ్ కిషోర్ లను సన్మానిస్తున్నారు. కానీ మహానటి చిత్రాన్ని మాత్రం రీ-రిలీజ్ ఛాన్స్ తీసుకోలేదు. జయంతి సందర్భంగా రీ-రిలీజ్ చేస్తే బాగుండని సావిత్రి అభిమానులు కోరుతున్నారు. మహానటిపై కొత్త అప్ డేట్: అది జరగాలంటే నిర్మాతలు సహా నాగ్ అశ్విన్ పూనుకుంటేనే సాధ్యమవుతుంది. కానీ నిర్మాతలు ఆ దిశగా ఆలోచన చేసినట్లు కనిపించలేదు. మరి జయంతి సందర్భంగా మహానటి గురించి ఏదైనా కొత్త అప్ డేట్ ఇస్తారేమో చూడాలి. అయితే మహానటి రిలీజ్ అయి ఎంతో కాలం అవ్వలేదు. 2018 లోనే చిత్రం రిలీజ్ అయింది. అంటే కేవలం ఏడేళ్లు మాత్రమే పూర్తవుతుంది. ఇలాంటి సినిమాల రీ-రిలీజ్ కు కనీసం 15-20 ఏళ్ల సమయమైనా ఉంటే బాగుంటుంది. అలా చేయగల్గితే నెక్స్ట్ జనరేషన్ చూడటానికి అవకాశం ఉంటుంది. అందుకే నిర్మాతలు కూడా రీ-రిలీజ్ ఆలోచన చేసినట్లు కనిపించలేదు. మహానటిలో సావిత్రి పాత్రలో మలయాళ నటి కీర్తి సురేష్ నటించిన సంగతి తెలిసిందే. సావిత్రి పాత్రలో కీర్తి సురేష్ ఒదిగిపోయింది. ఈ సినిమాతో నటిగా ఆమెకు ప్రత్యేకమైన గుర్తింపు దక్కింది. రిలీజ్ అనంతరం సావిత్రిని గుర్తు చేసిందని ఆమె అభిమానులు హర్షం వ్యక్తం చేసారు. నాటి -మేటి అభిమానుల్ని మహానటి కథ ఎతంగానో అలరిం చింది. 25 కోట్ల బడ్జెట్ లో నిర్మించిన సినిమా 80 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఈ చిత్రానికి మిక్కీ.జే. మేయర్ సంగీతం అందించిన సంగతి తెలిసిందే.

# రకుల్-లక్ష్మీ-ప్రగ్య: మాల్దీవ్స్‌కి మెంటలెక్కించిన దోస్తానాలు



**తెలుగు గళం న్యూస్** మంచు లక్ష్మీ స్నేహాలు హైదరాబాద్ టు ముంబై, ముంబై టు చెన్నై విస్తరించి ఉన్న సంగతి తెలిసిందే. మూడు మెట్రో నగరాలలో తనకు స్నేహితులు ఉన్నారు. అందరూ టాప్ సెలబ్రిటీలే. ఇటీవలి కాలంలో ముంబైలోనే తన సమయాన్ని ఎక్కువగా గడిపేందుకు ఆసక్తిగా ఉన్నారు లక్ష్మీ ప్రసన్న. అక్కడ సెలబ్రిటీ ప్రపంచంలో తన సాన్నిహిత్యాన్ని కొనసాగిస్తున్నారు. అయితే స్నేహితులు ఎందరైనా ఉండొచ్చు.. కానీ ముంబైలో లక్ష్మీ మంచుకు బెస్ట్ ఫ్రెండ్స్ ఎవరు? అంటే రెండు పేర్లు ఠకీమని గుర్తుకు వస్తాయి. రకుల్ ప్రీత్ సింగ్, ప్రగ్య జైశ్వాల్... ఈ ఇద్దరు అందాల భామలతో లక్ష్మీ మంచు స్నేహం ఎల్లపుడూ చర్చనీయాంశమే. వారంతా ఒక కుటుంబంలా కలిసిపోతారు. పార్టీలకు వెళ్లినా, వెకేషన్స్ కి వెళ్లినా కలిసే వెళ్లడం దోస్తానాలకు అలవాటు. ఇప్పుడు ముగ్గురు మిత్రులు మాల్దీవుల వెకేషన్ లో సడెన్ సర్ ప్రైజ్ ఇచ్చారు. ఈసారి రకుల్ ప్రీత్ తన భర్త జాకీ భగ్నానీతో కలిసి మాల్దీవుల విహారాన్ని ఆస్వాధిస్తుండగా, ప్రగ్య జైశ్వాల్ తన బంధువులతో కలిసి వీళ్లతో చేరింది. ఇక మంచు లక్ష్మి.. తన కిడ్స్ విద్యా నిర్వాణ, ఆనంద్ మంచుతో కలిసి టీమ్ లో చేరింది. ఓవరాల్ గా మూడు కుటుంబాలు మాల్దీవుల విహారాన్ని ఎంతో ప్లెజెంట్ గా ఆస్వాధిస్తున్నాయిఆ ముగ్గురి కుటుంబాలు మాల్దీవుల్లోని సీప్లేన్ టెర్మినల్ వద్ద గ్రూపుగా కలిసి నిలబడి కనిపించారు. అందరూ సౌకర్యవంతమైన వేకే దుస్తులను ధరించి.. హాయిగా చిరునవ్వులు చిందిస్తూ, మనస్ఫూర్తిగా వాతావరణాన్ని ఆస్వాధిస్తూ కనిపించారు. వారితో సన్ గ్లాసెస్, ట్రావెల్ బ్యాగులు ట్రావెలింగ్ వైబ్స్ ని తెచ్చాయి. చివరకు ఎస్కేప్ అయ్యాం! అంటూ వారంతా సరదాగా చిల్ చేస్తున్న ఫోటోలు ఇప్పుడు ఇంటర్నెట్ లో గుబులు రేపుతున్నాయి. మంచు లక్ష్మీ కుమార్తె విద్యా నిర్వాణ, మంచు ఆనంద్ ఈ సమూహంలో చాలా ఉల్లాసంగా కనిపిస్తున్నారు. పిల్లలతో కలిసి అడల్ట్ బ్యాచ్ చాలా ఎంజాయ్ చేస్తున్నట్టే కనిపిస్తోంది. జాకీ, లక్ష్మీ, లక్ష్మీ కుమార్తె విద్యా, ప్రగ్యా జైస్వాల్ ఇతర స్నేహితుల బృందం ఓ చోట చేరి రచ్చ రచ్చ చేస్తోంది. రకుల్ ఓ వైపు %-%దేదే ప్యార్ దే 2%-% సక్సెస్ సెలబ్రేషన్ ని ఆస్వాధిస్తూనే, ఇప్పుడిలా వెకేషన్ ని ప్లాన్ చేయడం ఆసక్తిని కలిగిస్తోంది. ఈరోజుల్లో మనుషుల మధ్య బంధాలు అనుబంధాలు కరువయ్యాయి. అందుకే ఇప్పుడు వీరంతా ఇలా ఒక కుటుంబంలా కలిసిపోయి ఆస్వాధిస్తున్న తీరు వీక్షకుల కళ్లలో హాయిని నింపుతోంది. ఇస్తారేమో చూడాలి. అయితే మహానటి రిలీజ్ అయి ఎంతో కాలం అవ్వలేదు. 2018 లోనే చిత్రం రిలీజ్ అయింది. అంటే కేవలం ఏడేళ్ల మాత్రమే పూర్తవుతుంది. ఇలాంటి సినిమాల రీ-రిలీజ్ కు కనీసం 15-20 ఏళ్ల సమయమైనా ఉంటే బాగుంటుంది. అలా చేయగల్గితే నెక్స్ట్ జనరేషన్ చూడటానికి అవకాశం ఉంటుంది. అందుకే నిర్మాతలు కూడా రీ-రిలీజ్ ఆలోచన చేసినట్లు కనిపించలేదు. మహానటిలో సావిత్రి పాత్రలో మలయాళ నటి కీర్తి సురేష్ నటించిన సంగతి తెలిసిందే. సావిత్రి పాత్రలో కీర్తి సురేష్ ఒదిగిపోయింది. ఈ సినిమాతో నటిగా ఆమెకు ప్రత్యేకమైన గుర్తింపు దక్కింది. రిలీజ్ అనంతరం సావిత్రిని గుర్తు చేసిందని ఆమె అభిమానులు హర్షం వ్యక్తం చేసారు. నాటి -మేటి అభిమానుల్ని మహానటి కథ ఎతంగానో అలరిం చింది. 25 కోట్ల బడ్జెట్ లో నిర్మించిన సినిమా 80 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఈ చిత్రానికి మిక్కీ.జే. మేయర్ సంగీతం అందించిన సంగతి తెలిసిందే.

# ఆ అవకాశం అనుకోకుండా వచ్చింది

**తెలుగు గళం న్యూస్** ఎవరి లైఫ్ ఏ క్షణాన ఎటు మలుపు తిరుగుతుందో ఎవరూ చెప్పలేం. జీవితంలో తర్వాత ఫలానా జరుగుతుందని ముందే ఊహించలేం. అందుకే జీవితమంటే ఊహాతీతం అంటుంటారు. సినీ ఇండస్ట్రీలో కూడా దీనికి మినహాయింపేమీ కాదు. అసలు ఎవరూ ఊహించని విధంగా కొందరు స్టార్లు అవడం, ఓవర్ నైట్ లో క్రేజ్ ఏర్పడటం జరుగుతుంటాయిఅలా ఇండస్ట్రీలోకి ఇప్పటికే ఎంతోమంది తమ లక్ ను టెస్ట్ చేసుకుంటున్నారు. ఇక అసలు విషయానికొస్తే ఉప్పెన సినిమాతో హీరోయిన్ గా పరిచయమైన కృతి శెట్టి ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తున్నారు. అందులో ఒకటి విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో ప్రదీప్ రంగనాథన్ హీరోగా వస్తున్న లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ కాగా, రెండోది నలన్ కుమారస్వామి దర్శకత్వంలో కార్తీ హీరగా తెరకెక్కిన అన్నగారు వస్తున్నారు.

# ఆంధ్ర ఖాతాలో మరో విజయం

- ఒడిషాపై 66 పరుగులు తేడాతో గెలుపు
- సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీ



**తెలుగు గళం భువనేశ్వర్** ఒడిషాలోని ఎక్నా స్టేడియంలో జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో ఆంధ్రప్రదేశ్ జట్టు మరో విజయాన్ని నమోదుచేసుకుంది. ఒడిషాపై ఏకంగా 66 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత ఆంధ్ర బ్యాటర్లు రికీ బురు(47), శ్రీకర భరత్(42), అశ్విన్ హెబ్బర్(39) రాణించడంతో ఆంధ్ర జట్టు నిర్ణీత 20ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 187 పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది. ఛేదనలో ఒడిషా బ్యాటర్లు సౌరవ్ కుమార్(24), స్వస్తిక్ సమల్(18) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించగా.. ఆంధ్ర బౌలర్లు పృథ్వీరాజ్, సౌరభ్ కుమార్‌కు మూడేసి వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సౌరభ్ కుమార్‌కు దక్కింది. ఎలైట్ గ్రూప్-ఎలో ఆంధ్ర జట్టు తొలి లీగ్ మ్యాచ్ అస్సాంపై గెలిచి శుభారంభం చేసిన సంగతి తెలిసిందే.

ఆయుష్ మాత్ర శతకం

భారీ లక్ష్యాన్ని ఛేదించిన ముంబయి విదర్భపై ముంబయి జట్టు భారీ లక్ష్యాన్ని ఛేదించింది. ఎలైట్ గ్రూప్-ఎలో ముంబయికి చెందిన 18ఏళ్ల ఆయుష్ మాత్రే(110నాటౌట్‌బీ 53బంతుల్లో 8ఫోర్లు, 8సిక్సర్లు) ధనా ధన్ ఇన్నింగ్స్‌తో మెరిసాడు. తొలుత విదర్భ జట్టు 20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 192పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని ముంబయి జట్టు 17.5ఓవర్లలో కేవలం మూడు వికెట్లు కోల్పోయి సునాయాసంగా ఛేదించింది. ఉప్పల్‌లో టి20 మ్యాచ్‌లకు ఎంట్రీ ఫ్రీ హైదరాబాద్, ఉప్పల్ రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగే సయ్యద్ ముస్తాక్ అలీ టి20 టోర్నీ మ్యాచ్‌లకు ఎంట్రీ ఫ్రీ కల్పించింది. ఎలైట్ గ్రూప్-సి మ్యాచ్‌లు హైదరాబాద్‌లో జరగనున్నాయి. ఇప్పటికే నాలుగు మ్యాచ్‌లు పూర్తి కాగా.. మరో 10 మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌లు చూసేందుకు ప్రేక్షకులకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సిఎ) ఫ్రీ ఎంట్రీ కల్పించింది. ఈ అవకాశాన్ని క్రికెట్ అభిమానులు ఉపయోగించుకోవాలని హెచ్‌సిఎ పేర్కొంది. ఫ్రీగా మ్యాచ్‌లు చూడాలనుకునేవారు గేట్ నెంబర్ 3 నుంచి స్టేడియంలోకి ఉచితంగా వెళ్లవచ్చు. ఉప్పల్‌లో నవంబర్ 30, డిసెంబర్ 2, డిసెంబర్ 4, డిసెంబర్ 6, డిసెంబర్ 8 తేదీల్లో రెండేసి మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలి మ్యాచ్ ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుండగా.. రెండో మ్యాచ్ సాయంత్ర 4.30కు మొదలు కానుంది.

# కోహ్లీ కోసం డ్రైవర్‌గా మారిన ధోనీ..

# ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ



**తెలుగు గళం** ఎంఎస్ ధోనీ , విరాట్ కోహ్లీని విడివిడిగా చూస్తేనే ఫ్యాన్స్ ఫుల్ హ్యాపీగా ఫీలవుతారు. అదే ఈ ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో ఉంటే.. అది కూడా పక్కపక్కన, ఒకే కారులో కూర్చుంటే. అంతేకాదు ధోనీ డ్రైవ్ చేస్తుంటే కోహ్లీ పక్క సీటులోనే ఉంటే ఇక మామూలుగా ఉండదుగా. సరిగ్గా అలాంటిదే జరిగింది. మహేంద్ర సింగ్ ధోనీ తన కారు డ్రైవ్ చేస్తూ, పక్క సీటులో కోహ్లీ ప్రయాణించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎలాంటి హంగామా లేకుండా, ధోని డ్రైవింగ్ సీట్‌లో, కోహ్లీ పక్కన కూర్చుని ప్రయాణించడం.. పాత జ్ఞాపకాలను, వారిద్దరి మధ్య అనుబంధాన్ని గుర్తు చేస్తోంది. సౌతాఫ్రికాతో టెస్టు సిరీస్ ఓడిన భారత జట్టు, నవంబర్ 30 నుంచి మూడు మ్యాచుల వన్డే సిరీస్ ఆడనుంది. మొదటి వన్డే రాంచీలో జరగనుంది. ఈ మ్యాచ్ కోసం ఇప్పటికే భారత ప్లేయర్లు, రాంచీకి చేరుకున్నారు. చాలా రోజుల తర్వాత రాంచీలో మ్యాచ్ ఆడుతోంది భారత జట్టు. దీంతో రాంచీకి వచ్చిన భారత ప్లేయర్లను, తన ఇంటికి విందుకి ఆహ్వానించాడు టీమిండియా మాజీ క్రికెటర్ మహేంద్ర సింగ్ ధోనీ. ఈ క్రమంలో విరాట్ కోహ్లీని ధోనీ స్వయంగా తన కారులో ఇంటికి తీసుకెళ్లడం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోను ఫ్యాన్స్ తెగ షేర్ చేస్తున్నారు. వైరల్ అవుతున్న ఈ వీడియోకు ఈ వీడియోకు రీ యూనియన్ ఆఫ్ ది ఇయర్ అని క్యాప్షన్ పెట్టడంతో మరింత హైలెట్ అయింది. విరాట్ కోహ్లీ టీ20లతో పాటు టెస్టులకూ గుడ్ బై చెప్పడంతో కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నాడు. దాంతో ఫ్యామిలీని పూర్తిగా లండన్‌కు మార్చేసిన కోహ్లీ ఎప్పుడైనా వన్డే సిరీస్ ఉంటేనే భారత్‌కు వస్తున్నాడు. సౌతాఫ్రికాతో ఈ నెల 30 నుంచి వన్డే సిరీస్ మొదలవ్వనుండటంతో విరాట్ కోహ్లీ భారత్‌కు చేరుకున్నాడు. మొదటి వన్డే ధోనీ సొంతగడ్డ రాంచీలోనే జరగనుంది. దాంతో విరాట్ కోహ్లీకి ధోనీ స్వాగతం పలికాడు. రాంచీ చేరుకున్న కోహ్లీని స్వయంగా ధోనీనే వచ్చి ఇంటికి తీసుకెళ్లాడు.

# ఇంటర్నేషనల్ అబాకస్ కాంపిటీషన్స్ లో ది వైజాగ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల హవా

**తెలుగు గళం విజయనగరం టౌన్** 36వ అంతర్జాతీయ ఆనలైన్ అమట అబాకస్ పరీక్షలు ఫలితాలను నేడు ప్రకటించగా ఆ ఫలితాలలో స్థానిక కోరుకొండలో ఉన్న "ది వైజాగ్ ఇంటర్నేషనల్ పాఠశాల"లో 4వ తరగతి చదువుచున్న చిల్లీ కె.అధితి తేజ్ చాంపియన్స్ అవార్డును, ట్రోఫీను గెలుచుకున్నారు. చాంపియన్ అవార్డును, ట్రోఫీను ఈ బహుమతులను పొందిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ సీతయ్య, డైరెక్టరు వీరాస్వామి, పాఠశాల ప్రిన్సిపాల్ బి. లక్ష్మణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న పాఠశాల గణిత ఉపాధ్యాయులు




కాశీవిశ్వనాద్, ఆదిత్య కల్యాణ్, అభినందనలు తెలిపారు.

# ముంబై ఇండియన్స్ రెడీ..

## పాత గెలుపు గుర్రాలే కావాలంటున్న నీతా అంబానీ



**తెలుగు న్యూస్** రెండుసార్లు మహిళా ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్, %బౌూ% 2026 సీజన్ కోసం ఒక స్ట్రాంగ్ స్క్వాడ్‌ను సిద్ధం చేసింది. వేలానికి ముందు ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న ముంబై ఇండియన్స్, వేలంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ అమెలియా కెర్ కోసం ఏకంగా రూ.3 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించింది. రెండుసార్లు మహిళా ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్, %బౌూ% 2026 సీజన్ కోసం ఒక స్ట్రాంగ్ స్క్వాడ్‌ను సిద్ధం చేసింది. వేలానికి ముందు ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకున్న ముంబై ఇండియన్స్, వేలంలో న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ అమెలియా కెర్ కోసం ఏకంగా రూ.3 కోట్ల భారీ మొత్తాన్ని వెచ్చించింది. పాత ఆటగాళ్లైన షబ్నిమ్ ఇస్మాయిల్, సంస్కృతి గుప్తా, సజన సజీవన్ మళ్లీ జట్టులోకి రావడంతో ముంబై జట్టు మరింత పటిష్టంగా కనిపిస్తోంది. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ యజమాని నీతా అంబానీ, తాము గతేడాది జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గత గురువారం (నవంబర్ 27) జరిగిన మహిళా ప్రీమియర్ లీగ్ వేలం గురించి మాట్లాడిన ముంబై ఇండియన్స్ సహ-యజమాని నీతా అంబానీ, వేలం రోజు చాలా ఉత్సాహంగా, కొన్నిసార్లు టెన్షన్‌గా కూడా గడిచిందని అన్నారు. 2025లో ఛాంపియన్‌గా నిలిచిన జట్టులోని ఎక్కువ మంది ఆటగాళ్లను తిరిగి కొనుగోలు చేయడమే తమ ప్రధాన వ్యూహమని ఆమె వెల్లడించారు. కీలకమైన ఆటగాళ్లు తిరిగి జట్టులోకి రావడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. వేలంలో అమెలియా కెర్ తిరిగి జట్టులోకి రావడం అలాగే షబ్నిమ్ ఇస్మాయిల్, సైకా ఇషాక్, సజన సజీవన్, సంస్కృతి గుప్తా వంటి నలుగురు భారతీయ ప్లేయర్లు మళ్లీ రావడం ముంబై ఇండియన్స్‌కు పెద్ద బలం అని ఆమె అన్నారు. అంతేకాకుండా రాహిలా ఫిర్దౌస్, నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠ వంటి యువ ప్రతిభావంతులతో పాటు, పూనమ్ ఖేమ్నార్, మిల్లీ ఇల్లింగ్‌వర్త్, నికోలా కేరీలను కూడా ముంబై ఇండియన్స్ ఫ్యామిలీలోకి స్వాగతించారు.

ముంబై ఇండియన్స్ జట్టు ఇప్పటికే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో పాటు, నాట్ సైవర్-బ్రంట్, హేలీ మాథ్యూస్, అమన్‌జోత్ కౌర్, జి కమలిని వంటి ఐదుగురు కీలక ఆటగాళ్లను రిటైన్ చేసుకుంది. వేలంలో ఇటీవల టీ20 ప్రపంచ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్?గా నిలిచిన అమెలియా కెర్, ఫాస్ట్ బౌలర్ షబ్నిమ్ ఇస్మాయిల్ తిరిగి రావడం కోర్ టీమ్‌ను మరింత పటిష్టం చేసింది. ప్రపంచ కప్ విజేత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కూడా న్యూఢిల్లీలో జరిగిన వేలానికి హాజరై, వేలం టేబుల్‌పై వ్యూహాలను రచించడంలో కీలక పాత్ర పోషించారు. వేలంలో తన అనుభవం గురించి కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మాట్లాడుతూ.. "నేను మొదట్లో కొంచెం కంగారు పడ్డాను, కానీ మేము ప్రణాళిక చేసిన విధానం, అందరి భాగస్వామ్యం నాకు చాలా బాగా నచ్చింది. నీతా అంబానీ ఎప్పుడూ జట్టుకు సపోర్టుగా ఉండి మాకు అండగా నిలుస్తారు. మా పాత సహచరులలో ఎక్కువ మందిని మేము తిరిగి పొందాము. ఇది ఆ ఆటగాళ్లపై జట్టుకు ఉన్న నమ్మకాన్ని చూపుతుంది" అని అన్నారు.

ముంబై ఇండియన్స్ విజయాలలో సైకా, సజన, సంస్కృతి వంటి ఇండియన్ ప్లేయర్లు కీలక పాత్ర పోషించారు. వారు టోర్నమెంట్‌లో ఎదుగుతున్న స్టార్ ప్లేయర్‌లుగా నిలిచారు. ముంబై ఇండియన్స్ జట్టు.. అనేక ప్రపంచ కప్‌ల విజేత అయిన నికోలా కేరీ, యువ ఫాస్ట్ బౌలర్ మిల్లీ ఇల్లింగ్‌వర్త్ అనే ఆస్ట్రేలియన్ జోడీని కూడా తమ జట్టులో చేర్చుకుంది. అలాగే యంగ్ ఇండియన్ టాలెంటుకు సపోర్ట్ ఇచ్చే తమ విధానానికి అనుగుణంగా, భారతీయ ఆల్‌రౌండర్‌లు నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠలను కూడా కొనుగోలు చేసింది. వీరిద్దరూ తొలిసారి డబ్ల్యూపీఎల్ లో ఆడనున్నారు.

# హిట్‌మ్యాన్ విధ్వంసం షురూ..

# 3 మ్యాచ్‌లలో 11 రికార్డులు..

# క్రికెట్ హిస్టరీలోనే బిగ్గెస్ట్ ప్లాన్




**తెలుగు గళం** హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ మరోసారి మైదానంలోకి దిగడానికి సిద్ధమవుతున్నాడు. నవంబర్ 30 నుంచి ప్రారంభమవుతున్న సౌతాఫ్రికా వన్డే సిరీస్‌లో ఓపెనర్‌గా తనదైన శైలిలో రాణించడానికి రోహిత్ సిద్ధంగా ఉన్నాడు. రాంచీలో ఇప్పటికే తీవ్రంగా ప్రాక్టీస్ చేసిన రోహిత్, ఆస్ట్రేలియాతో జరిగిన గత వన్డే సిరీస్ లాగే ఈ సిరీస్‌లో కూడా మెరుపులు మెరిపించే అవకాశం ఉంది. కేవలం మూడు మ్యాచ్‌ల ఈ వన్డే సిరీస్ రోహిత్ శర్మకు ఎంతో ప్రత్యేకంగా నిలవనుంది. ఎందుకంటే ఈ సిరీస్‌లో ఏకంగా 5 మెయిన్ రికార్డులు, 11 అద్భుతమైన ఘనతలు సాధించే అవకాశం ఉంది. టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ రాబోయే సౌతాఫ్రికా వన్డే సిరీస్‌లో ఏకంగా 5 ముఖ్యమైన ప్రపంచ రికార్డులను అధిగమించే అవకాశం ఉంది. ఈ సిరీస్‌లో 98 పరుగులు చేస్తే, రోహిత్ అంతర్జాతీయ క్రికెట్‌లో 20,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాళ్ల జాబితాలో చేరతాడు. అలాగే, వన్డే ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు (351) కొట్టిన పాకిస్తాన్ దిగ్గజం షాహిద్ అఫ్రిది రికార్డును బద్దలు కొట్టడానికి రోహిత్‌కు కేవలం 7 సిక్సర్లు మాత్రమే అవసరం. ఓపెనర్‌గా ఇప్పటివరకు 15,787 పరుగులు చేసిన రోహిత్, మరో 213 పరుగులు చేస్తే 16,000 పరుగుల మార్క్‌ను చేరుకుంటాడు. ముఖ్యంగా ఓపెనర్‌గా క్రిస్ గేల్ (338 సిక్సర్లు) రికార్డును అధిగమించడానికి 8 సిక్సర్లు, ఓపెనర్‌గా అత్యధిక వన్డే సెంచరీలు సాధించిన ఏకైక భారతీయుడిగా నిలవడానికి ఒక సెంచరీ అవసరం.

ఈ సిరీస్‌లో రోహిత్ శర్మ స్వదేశంలో, సౌతాఫ్రికాపై అనేక అరుదైన ఘనతలు సాధించగలడు. సౌతాఫ్రికా పై మరో 27 పరుగులు చేస్తే, ఆ జట్టుపై 2,000 అంతర్జాతీయ పరుగులు పూర్తి చేస్తాడు. అలాగే ఈ జట్టుపై అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డుకు మరో 7 సిక్సర్లు దూరంలో ఉన్నాడు. భారత గడ్డపై వన్డే ఫార్మాట్‌లో 5,000 పరుగులు పూర్తి చేయడానికి రోహిత్‌కు 133 పరుగులు అవసరం.. ఈ ఘనత సాధించిన మూడో భారతీయ ఆటగాడు అవుతాడు. హిట్ మ్యాన్ జట్టు విజయాలలో కూడా తన మార్క్ చూపించబోతున్నాడు. భారత్ గెలిచిన అంతర్జాతీయ మ్యాచ్‌లలో 12,000 పరుగులు పూర్తి చేయడానికి అతనికి కేవలం 30 పరుగులు అవసరం. ఈ ఘనత సాధించిన తొలి ఆసియా ఓపెనర్ అవుతాడు. అంతేకాకుండా, సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా (%ాజుచీూ%) దేశాలపై వన్డేల్లో 5,000 పరుగులు పూర్తి చేయడానికి రోహిత్ 36 పరుగులు దూరంలో మాత్రమే ఉన్నాడు. ఈ రికార్డులన్నీ ఈ సిరీస్‌ను రోహిత్ శర్మకు ఒక చారిత్రక ఘట్టంగా మార్చనున్నాయి.

# షెడ్యూల్‌లో ట్విస్ట్..



**తెలుగు న్యూస్** బీసీసీఐ తాజాగా మహిళా ప్రీమియర్ లీగ్ 2026 షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ మెగా ఆక్షన్ తర్వాత విడుదలైన షెడ్యూల్‌లో ఒక అంశం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అదేమిటంటే ఈ భారీ లీగ్ ఫైనల్ మ్యాచ్.. సెలవు రోజు కాకుండా, వారంలో వర్కింగ్ డేలో జరగనుంది. బీసీసీఐ తాజాగా మహిళా ప్రీమియర్ లీగ్ 2026 షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ మెగా ఆక్షన్ తర్వాత విడుదలైన షెడ్యూల్‌లో ఒక అంశం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అదేమిటంటే ఈ భారీ లీగ్ ఫైనల్ మ్యాచ్.. సెలవు రోజు కాకుండా, వారంలో వర్కింగ్ డేలో జరగనుంది. ఎలిమినేటర్ మ్యాచ్ ఫిబ్రవరి 3 (మంగళవారం) నాడు, ఫైనల్ మ్యాచ్ ఫిబ్రవరి 5 (గురువారం) నాడు జరగనున్నాయి. ఈసారి టోర్నమెంట్ కేవలం నవీ ముంబై, వడోదరాలలో మాత్రవే నిర్వహించనున్నారు. మొత్తం 28 రోజుల పాటు జరిగే ఈ డబ్ల్యూపీఎల్ సీజన్‌లో 22 మ్యాచ్‌లు ఆడతారు. కేవలం రెండు డబుల్ హెడర్ (ఒకే రోజు రెండు మ్యాచ్‌లు) మ్యాచ్‌లు మినహా, మిగిలిన అన్ని మ్యాచ్‌లు సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతాయి. టోర్నమెంట్ మొదటి భాగం, మొదటి రెండు డబుల్ హెడర్ మ్యాచ్‌లకు నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది. ఆ తర్వాత టోర్నమెంట్‌లో రెండో భాగం, ప్లేఆఫ్‌లు, ఫైనల్ మ్యాచ్‌తో సహా అన్నీ వడోదరాలో నిర్వహిస్తారు. డబ్ల్యూపీఎల్ 2026 సీజన్ మొత్తం 28 రోజుల్లో 22 మ్యాచ్‌లతో నవీ ముంబై, వడోదర వేదికల్లో జరుగుతుంది. టోర్నమెంట్ జనవరి 9, 2026 న ప్రారంభమై, ఫిబ్రవరి 5, 2026 న ముగుస్తుంది.

నవీ ముంబై (డీవై పాటిల్ స్టేడియం) మ్యాచ్‌లు

జనవరి 9: ముంబై ఇండియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

జనవరి 10: యూపీ వారియర్స్ గుజరాత్ జెయింట్స్ (డబుల్ హెడర్)

జనవరి 10: ముంబై ఇండియన్స్ ఢిల్లీ క్యాపిటల్స్

జనవరి 11: ఢిల్లీ క్యాపిటల్స్ గుజరాత్ జెయింట్స్

జనవరి 12: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు యూపీ వారియర్స్

జనవరి 13: ముంబై ఇండియన్స్ గుజరాత్ జెయింట్స్

జనవరి 14: యూపీ వారియర్స్ ఢిల్లీ క్యాపిటల్స్

జనవరి 15: ముంబై ఇండియన్స్ యూపీ వారియర్స్

జనవరి 16: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గుజరాత్ జెయింట్స్

జనవరి 17: యూపీ వారియర్స్ ముంబై ఇండియన్స్ (డబుల్ హెడర్)

జనవరి 17: ఢిల్లీ క్యాపిటల్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

వడోదర మ్యాచ్‌లు, ప్లేఆఫ్స్, ఫైనల్

జనవరి 19: గుజరాత్ జెయింట్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

జనవరి 20: ఢిల్లీ క్యాపిటల్స్ ముంబై ఇండియన్స్

జనవరి 22: గుజరాత్ జెయింట్స్ యూపీ వారియర్స్

జనవరి 24: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఢిల్లీ క్యాపిటల్స్

జనవరి 26: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ముంబై ఇండియన్స్

జనవరి 27: గుజరాత్ జెయింట్స్ ఢిల్లీ క్యాపిటల్స్

జనవరి 29: యూపీ వారియర్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు

జనవరి 30: గుజరాత్ జెయింట్స్ ముంబై ఇండియన్స్

ఫిబ్రవరి 1: ఢిల్లీ క్యాపిటల్స్ యూపీ వారియర్స్

ప్లేఆఫ్స్, ఫైనల్ (వడోదర)

ఫిబ్రవరి 3 (మంగళవారం): ఎలిమినేటర్ మ్యాచ్

ఫిబ్రవరి 5 (గురువారం): ఫైనల్ మ్యాచ్

# గంభీర్ ఎమోషనల్ అయితే కష్టమే..

# ఏబీ డివిలియర్స్ షాకింగ్ కామెంట్స్



**తెలుగు న్యూస్** సౌతాఫ్రికాతో జరిగిన సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్ కావడంతో, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమవడంతో, గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సౌతాఫ్రికాతో జరిగిన సొంతగడ్డపై టెస్ట్ సిరీస్‌లో భారత్ 0-2తో వైట్‌వాష్ కావడంతో, శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని టెస్ట్ జట్టు ప్రధాన కోచ్‌గా గౌతమ్ గంభీర్ భవిష్యత్తుపై తీవ్ర చర్చ జరుగుతోంది. టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమవడంతో, గంభీర్ కోచింగ్ శైలిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో సౌతాఫ్రికా దిగ్గజ ఆటగాడు ఏబీ డివిలియర్స్, రవిచంద్రన్ అశ్విన్‌తో తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆటగాడిగా గంభీర్ ఎమోషనల్ అవతార్ తనకు తెలుసని, కోచ్‌గా కూడా డ్రెస్సింగ్ రూంలో అదే భావోద్వేగాలను కొనసాగిస్తే అది జట్టుకు మంచిది కాదని డివిలియర్స్ బాంబ్ పేల్చారు. సౌతాఫ్రికా తరఫున ఆడిన గొప్ప ఆటగాళ్లలో ఒకరైన ఏబీ డివిలియర్స్, కోచ్‌గా గౌతమ్ గంభీర్ నాయకత్వ శైలి గురించి తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "భారత జట్టు గురించి చెప్పాలంటే ఇది నిజంగా కష్టం. నాయకత్వ విషయంలో %++% (గౌతమ్ గంభీర్) ఎలా ఉంటారో నాకు తెలియదు. ఆటగాడిగా అతను చాలా ఎమోషనల్ వ్యక్తి అని నాకు తెలుసు. ఒకవేళ డ్రెస్సింగ్ రూమ్‌లో కోచ్‌గా కూడా అతను అదే విధంగా ఎమోషనల్‌గా ఉంటే, అది సాధారణంగా జట్టుకు మంచిది కాదు" అని డివిలియర్స్ అన్నారు. అయితే తెరవెనుక గంభీర్ ఎలాంటి కోచ్ లేదా నాయకుడు అనే విషయం తనకు తెలియదని, ఏది సరైనది, ఏది తప్పు అని చెప్పలేనని కూడా డివిలియర్స్ స్పష్టం చేశారు. కొంతమంది ఆటగాళ్లకు మాజీ ఆటగాడు కోచ్‌గా ఉండటం సౌకర్యంగా ఉంటుంది, మరికొందరికి ఆటకు సంబంధం లేని అనుభవజ్ఞుడైన కోచ్ కంఫర్ట్‌గా ఉంటారని ఆయన వివరించారు. రవిచంద్రన్ అశ్విన్, గంభీర్, సౌతాఫ్రికా కోచ్ శుక్రి కాన్రాడ్?ల విభిన్న కోచింగ్ శైలులే సిరీస్ ఫలితాన్ని ప్రభావితం చేశాయా అని డివిలియర్స్‌ను అడిగారు. "ఇది కష్టమైన ప్రశ్న, ఎందుకంటే నేను శుక్రి కింద ఎప్పుడూ ఆడలేదు అలాగే గౌతమ్ గంభీర్, మోర్నే మోర్కెల్, ర్యాన్ టెన్ డోస్చేట్ ఉన్న భారత డ్రెస్సింగ్ రూమ్‌లో కూడా నేను లేను. టీమ్‌లో అది గొప్పగా కనిపిస్తుంది, కానీ తెరవెనుక పరిస్థితి ఎలా ఉందో నాకు తెలియదు'' అని డివిలియర్స్ చెప్పారు.

తాను గ్యారీ కిర్‌స్టన్ వంటి మాజీ ఆటగాడి కింద ఆడటం చాలా ఇష్టమని, ఇది కొందరు ఆటగాళ్లకు ఉత్సాహం ఇస్తుందని డివిలియర్స్ తెలిపారు. భారత జట్టు అన్ని విభాగాల్లో పదేపదే తప్పులు చేయడంతో సౌతాఫ్రికా చేతిలో ఘోరంగా ఓటమి పాలైంది. ఈ ఓటమి నేపథ్యంలో గౌతమ్ గంభీర్ కోచింగ్ శైలి, జట్టు ఎంపికపై నిరంతరంగా విమర్శలు కొనసాగుతున్నాయి.